



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 220 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 16 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 220 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 16 APRIL 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## ప్రభుత్వ కాలేజీల్లో చదివితే మార్కులు రావనే అపోహను మీరు చెరిపేశారు

- ఇటీవల ఇంటర్ రిజల్ట్స్ విడుదల
- ప్రభుత్వ కాలేజీల్లో మెరుగైన ఫలితాలు
- ఉండవల్లి నివాసంలో షైనింగ్ స్టార్స్-2025 కార్యక్రమం
- 52 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, ల్యాప్ టాప్స్ బహూకరించిన లోకేశ్



**పెన్ పవర్ డెస్క్:**ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివి ఇంటర్మీడియట్‌లో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివితే మంచి మార్కులు రావనే అపోహను తొలగించి, ప్రభుత్వ విద్య గౌరవాన్ని నిలిపారని ఆయన విద్యార్థులను ప్రశంసించారు. ఉండవల్లిలోని తన నివాసంలో 'షైనింగ్ స్టార్స్-2025' పేరిట ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో 52 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా వారికి బంగారు పతకాలు (గోల్డ్ మెడల్స్) అందించి, ల్యాప్‌టాప్‌లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, విద్యార్థుల విజయానందాన్ని పంచుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు.

వివరాలు 2లో..

# ఏపీలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం
- పలు కీలక అంశాలపై చర్చ
- ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ కు పచ్చజెండా
- మీడియాకు వివరాలు తెలిపిన మంత్రులు



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర మంత్రిమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణకు సంబంధించిన ముసాయిదా ఆర్డినెన్స్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు రాజధాని అమరావతిలో కీలక నిర్మాణాలకు నిధులు, ఐటీ అభివృద్ధికి భూ కేటాయింపులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై కూడా మంత్రిమండలి నిర్ణయాలు తీసుకుంది. ఈ మేరకు మంత్రులు డోలా బాలవీరాంజనేయస్వామి, నిమ్మల రామానాయుడు, అనిత మీడియాకు వివరాలు తెలిపారు.

**ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ కు పచ్చజెండా**

షెడ్యూల్డ్ కులాల్లోని 59 ఉపకులాల మధ్య సామాజిక అంతరాలు, వెనుకబాటుతనం ఆధారంగా వర్గీకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి గతంలో నియమించిన జస్టిస్ రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ నివేదిక, సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకుని, జాతీయ ఎస్సీ కమిషన్ సూచనల మేరకు ముసాయిదా ఆర్డినెన్స్‌ను సిద్ధం చేశారు. దీనికి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఈ వర్గీకరణ ప్రకారం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించినట్లు మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. గ్రూప్-1లోని 12 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్-2లోని 18 ఉపకులాలకు 6.5 శాతం, గ్రూప్-3లోని 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయనున్నట్లు ఆయన వివరించారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఫలాలు అన్ని ఉపకులాలకు సమానంగా అందేలా 200 పాయింట్ల రోస్టర్ విధానాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. "ఎస్సీ ఉపకులాల ఏకీకృత, సమానమైన పురోగతి కోసం ఈ నిర్ణయం తీసుకున్నాం. దీని ద్వారా రాజ్యాంగ లక్ష్యాలను సాధించగలమని భావిస్తున్నాం" అని మంత్రి డోలా తెలిపారు.

వివరాలు 2లో..

## మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు



**పెన్ పవర్ డెస్క్:**మద్యం కుంభకోణం ఆరోపణల కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చింది. ఈ నెల 18న విజయవాడ సీపీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని పేర్కొంది. వైసీపీ హయాంలో లిక్కర్ స్కామ్ జరిగిందని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా దర్యాప్తునకు సిట్‌ను ఏర్పాటు చేసింది. ఇక మద్యం కుంభకోణంపై

వివరాలు 2లో..

## అలా చేస్తే పాఠశాలల రిజిస్ట్రేషన్లు రద్దు చేస్తాం

**ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా హెచ్చరిక**

- ఏకపక్షంగా ఫీజులు పెంచడం, వేధించడాన్ని సహించేది లేదన్న ముఖ్యమంత్రి
- యాజమాన్యాలు నియమ, నిబంధనలు పాటించాలని సూచన
- ప్రభుత్వానికి ఫిర్యాదులు వస్తే నోటీసులు ఇస్తామన్న ముఖ్యమంత్రి



**పెన్ పవర్ డెస్క్:**పాఠశాలల అధిక రుసుముల వసూళ్లపై ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా తీవ్రంగా స్పందించారు. పాఠశాలల్లో ఏకపక్షంగా ఫీజులు పెంచితే ఉపేక్షించేది లేదని, రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారు.

వివరాలు 2లో..

## పవన్ 'కన్వర్టెడ్ సనాతని'

- పవన్ కళ్యాణ్‌పై వైసీపీ నేత పేర్ని నాని విమర్శలు
- పవన్ కళ్యాణ్ 'కన్వర్టెడ్ సనాతని' అంటూ వ్యాఖ్య
- ఎన్నికల ముందు అన్ని మతాలు సమానమని చెప్పి, గెలిచాక మారారని ఆరోపణ
- కాషాయ వస్త్రాలు ధరించి సనాతన ధర్మ పరిరక్షకుడిగా ప్రకటించుకున్నారని ఎద్దేవా
- పవన్ తన వైఖరిని స్పష్టంగా ప్రకటించాలని, ఇక ప్రశ్నించేదేమీ లేదని వ్యాఖ్య

వివరాలు 2లో..



## విశాఖ నుంచి అమరావతికి హైదరాబాద్ మీదుగా రావాలా?

- విశాఖ-విజయవాడ మధ్య నడిచే మార్నింగ్ ఫ్లైయిట్స్ రద్దు
- దాంతో తీవ్ర అసౌకర్యం కలుగుతోందన్న గంటా
- అమరావతి చేరుకోవడానికి రెండు విమానాలు మారాల్సి వచ్చిందని ఆవేదన



**పెన్ పవర్ డెస్క్:**విశాఖ-విజయవాడ నగరాల మధ్య ఉదయం నడిచే రెండు విమాన సర్వీసులు రద్దు చేయడం వల్ల తీవ్ర అసౌకర్యం కలుగుతోందని టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు తనకు, ఇతర ప్రయాణికులకు ఎదురైన అనుభవాలను ఆయన సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఆంధ్రాలో ఒక ప్రాంతం నుంచి

వివరాలు 2లో..

## ఈ ఏడాది దేశంలో సాధారణం కంటే అధిక వర్షపాతం

- నైరుతి రుతుపవనాల సీజన్ పై ఐఎండీ అంచనాలు
- దీర్ఘకాలిక సగటు వర్షపాతం 87 సెంమీ
- ఈ ఏడాది 105 శాతం వర్షపాతం నమోదవుతుందన్న ఐఎండీ



**పెన్ పవర్ డెస్క్:**దేశ ప్రజలకు, ముఖ్యంగా రైతులకు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ఊరటనిచ్చే వార్తను అందించింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సీజన్ దేశవ్యాప్తంగా సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని అంచనా వేసింది. ఈ మేరకు తన దీర్ఘకాలిక అంచనా వివరాలను వెల్లడించింది. దీర్ఘకాలిక సగటు (ఎల్పీఏ) 87 సెంటీమీటర్లతో పోలిస్తే, ఈసారి 105 శాతం వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఈ అంచనాలో

వివరాలు 2లో..

## తమిళనాడు 'స్వయంప్రతిపత్తి' కోసం కీలక కమిటీ

- గవర్నర్‌తో విభేదాల నేపథ్యంలో స్టాలిన్ ప్రభుత్వ నిర్ణయం
- స్వయంప్రతిపత్తి కోసం తీసుకోవాల్సిన చర్యలను సిఫార్సు చేయనున్న కమిటీ
- పెండింగు బిల్లులపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో స్టాలిన్ ప్రభుత్వం నిర్ణయం



**పెన్ పవర్ డెస్క్:**వివిధ అంశాలపై కేంద్ర ప్రభుత్వం, గవర్నర్‌తో విభేదాలు నెలకొన్న నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర

వివరాలు 2లో..

## ఢిల్లీ, ముంబై రెడ్ జోన్‌లో ఉన్నాయి... ఢిల్లీలో మూడ్రోజులు ఉంటే జబ్బు ఖాయం

- పరిస్థితి ఇలాగే ఉంటే ప్రజల ఆయుర్దాయం తగ్గుతుందన్న గడ్కరీ
- ప్రజలు శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాలని సూచన
- ప్రత్యామ్నాయ ఇంధనాలను వినియోగించాల్సిన సమయం వచ్చిందని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:** కాలుష్యం విషయంలో ఢిల్లీ, ముంబై నగరాలు రెడ్ జోన్‌లో ఉన్నాయని, దేశ రాజధానిలో మూడు రోజులు ఉంటే అనారోగ్యం పాలవడం ఖాయమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశ రాజధానిలో నివసించే ప్రజల ఆయుర్దాయం పదేళ్లు తగ్గుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఇప్పటికైనా శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, ఆర్థిక వ్యవస్థకు ఇచ్చే ప్రాధాన్యతను పర్యావరణానికి కూడా

వివరాలు 2లో..

## పవన్‌కు అస్వస్థత... కేబినెట్ భేటీ ప్రారంభానికి ముందే వెళ్లిపోయిన డిప్యూటీ సీఎం!

- ఏపీ సచివాలయంలో కేబినెట్ భేటీ
- ఉదయం 10.30 గంటలకు మంత్రివర్గ సమావేశానికి వచ్చిన డిప్యూటీ సీఎం
- కేబినెట్ భేటీ ప్రారంభానికి ముందే ఆయనకు అస్వస్థత
- ఆరోగ్యం సహకరించక సమావేశం ప్రారంభమయ్యేలోపే క్యాంపు ఆఫీస్‌కి వెళ్లిపోయిన పవన్

**పెన్ పవర్ డెస్క్:**ప్రస్తుతం ఏపీ సచివాలయంలో కేబినెట్ భేటీ కొనసాగు తోంది. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగు తున్న ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చ జరుగుతోంది. అయితే, ఈ భేటీలో మరోసారి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుర్చీ ఖాళీగానే కనిపించింది. ఉదయం 10.30 గంటల ప్రాంతంలో పవన్ మంత్రి వర్గ సమావేశానికి వచ్చారు. అయితే, కేబినెట్ భేటీ ప్రారంభానికి ముందే ఆయన

వివరాలు 2లో..



## నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసు.. సోనియా, రాహుల్ గాంధీలపై ఈడీ ఛార్జ్‌షీట్

- మనీలాండరింగ్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ
- కాంగ్రెస్ పార్టీ ఓవర్సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా పేరును కూడా చేర్చిన ఈడీ
- ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ



**పెన్ పవర్ డెస్క్:**నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ ఛార్జిషీట్‌లో కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను పేర్కొంది. ఇదివరకే ఈ కేసుతో సంబంధం ఉన్న ఆస్తుల స్వాధీనానికి ఈడీ నోటీసులు జారీ చేసింది. తాజాగా కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు ఆ పార్టీ ఓవర్సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా పేర్లను పేర్కొంటూ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఏప్రిల్ 25వ తేదీన ప్రత్యేక కోర్టు ఈ కేసును విచారించనుంది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేయడం ఇదే మొదటిసారి. హర్యానాలో జరిగిన రియల్ ఎస్టేట్ ఒప్పందంతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ ఆరోపణలపై రాబర్ట్ వాద్రాను ఈడీ ప్రశ్నించిన కొన్ని గంటల్లోనే ఈ పరిణామం చోటుచేసుకుంది.

## ఎడిటర్ వ్యూ

# సజ్జల హవానేనా...

వైసీపీ అధినేత జగన్ అధికారాన్ని కోల్పోయినా ఆయనలో మార్పు రాలేదని స్పష్టంగా తెలుస్తుంది. ఎంత మంది పార్టీ నేతలు వెళ్లింది కారణాలు ఎవరని చెప్పిందీ అందరికీ తెలుసు. అందరి వేళ్లూ చూపించిన వారినే అందలం ఎక్కించుకంటుంటే ఇక జగన్ వైఖరిలో ఏం మార్పు వచ్చినట్లు? సీట్ల కేటాయింపుల దగ్గర నుంచి ముఖ్యమైన నిర్ణయాల వరకూ.. ఐదేళ్లలో అన్ని శాఖలపై పెత్తనం వెలగబెట్టిన సజ్జల రామకృష్ణారెడ్డికి మరోసారి జగన్ కీలక పదవి కట్టబెట్టడం పార్టీలోనే చర్చనీయాంశమైంది. సజ్జల రామకృష్ణారెడ్డిని పీఏసీ కన్వీనర్ గా నియమించడం జగన్ చేసిన అతి పెద్ద తప్పు అంటూ ఇప్పటికే వైసీపీ సోషల్ మీడియాలో పెద్దయెత్తున పోస్టులు కనపడుతున్నాయి.. అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో సజ్జల రామకృష్ణారెడ్డి వ్యవహరించిన తీరు వివాదాలకు నిలయంగా మారింది. నాటి ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తే అది రాజకీయ విమర్శలు అని సరిపెట్టుకోవచ్చు. కానీ పార్టీని వీడి వెళ్లిపోతున్న నేతలందరూ సజ్జల వైపు చూపుతున్నారు. చివరకు జగన్ కు కష్టకాలంలో అండగా ఉండి ఆయనతో పాటు జైలుకు వెళ్లి పదహారు నెలలు గడిపి వచ్చిన విజయసాయిరెడ్డి కూడా కోటరీ అంటూ పరోక్షంగా సజ్జల రామకృష్ణారెడ్డి వైపు చూపారు. అంటే ఆయనపై పార్టీలో ఏ స్థాయిలో వ్యతిరేకత ఉందో అర్థం చేసుకోవచ్చు. పార్టీ నుంచి వెళ్లి పోయేవారు సజ్జల ను కార్నర్ చేస్తున్నారని జగన్ భావిస్తే అంతకంటే మించిన కామెడీ మరొకటి ఉండదు. ఎందుకంటే జగన్ కు తెలియకుండా సజ్జల రామకృష్ణారెడ్డి అనేక పనులు ఐదేళ్లలో చక్కపెట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ముఖ్యమైన పదవుల నియామకం నుంచి పార్టీ ఇన్ ఛార్జుల మార్పు వరకూ అంతా సజ్జల చెప్పినట్లే జరిగిందంటారు. జగన్ వద్దకు కనీసం వెళ్లేందుకు కూడా సజ్జల అంగీకరించేవారు కాదు. అంతా తన వద్దనే సర్దుబాటు చేసి మంత్రులను, ఎమ్మెల్యేలను పంపేవారు. జగన్ తనకు చెప్పారంటూ నేతలకు చెబుతుండటంతో అది నిజమేనని నమ్మిన నేతలు మౌనంగానే వెనక్కు వెళ్లిపోయేవారు. అలాగే క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు జగన్ దృష్టికి తీసుకెళ్లకుండా సజ్జల రామకృష్ణారెడ్డి అడ్డుకున్నాన్న విమర్శలు కూడా ఫ్యాన్ పార్టీలో వినిపించాయి.అలాంటి సజ్జల రామకృష్ణారెడ్డి గత ఎనిమిది నెలలుగా కొంత దూరంగా ఉంటున్నారు. అయితే జగన్ కూడా ఆయనను దూరం పెట్టారులే అని అందరూ అనుకున్నారు. కానీ పీఏసీ కమిటీ కన్వీనర్ గా నియమించడంతో జగన్ వద్ద సజ్జల రామకృష్ణారెడ్డి హవా ఏమాత్రం తగ్గలేదన్నది మరోసారి స్పష్టమయింది. సజ్జల వల్ల పార్టీకి ప్రయోజనం లేకపోగా, నష్టమేనని అందరూ చెబుతున్నప్పటికీ జగన్ మాత్రం మొండిగా వ్యవహరించడం పట్ల వైసీపీ సీనియర్ నేతలు సయితం ఒకింత ఇబ్బందులు పడుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్ల కాలంలో ఉన్న పరిస్థితులు వైసీపీలో ఏం మారలేదనడానికి సజ్జల రామకృష్ణారెడ్డి నియామకమే నిదర్శనమని అంటున్నారు. మరి సజ్జల వల్ల ఉపయోగం జగన్ కు మాత్రమే తెలుసా? ఆయన వైఖరిలో మార్పు రాదన్నది ఈ నియామకంతో వెల్లడయింది.

**మండిపడుతున్న సీనియర్లు**

నమ్మకం.. ఈ మాట ఎంత దూరమైనా తీసుకెళ్తుంది. నమ్మకం ఉండాలి తప్ప.. అదే నమ్మకాన్ని గుడ్డిగా ఫాలో కాకూడదు. ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి చేస్తోంది అదే. ఏకంగా పార్టీని సజ్జల రామకృష్ణారెడ్డి చేతిలో పెట్టేశారు. తాను పార్టీ అధినేతగా కొనసాగుతుండగా.. పార్టీలో అత్యంత విలువైన రాజకీయ వేదికగా ఉన్న పొలిటికల్ అడ్వైజరీ కమిటీకి సజ్జల వారిని చైర్మన్ చేశారు. అంటే తన తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డి అన్ని అంటూ సంకేతాలు ఇచ్చారు. అయితే సజ్జల వల్లే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఈ పరిస్థితి వచ్చిందన్నది మెజారిటీ నేతల అభిప్రాయం. కానీ జగన్మోహన్ రెడ్డి దానిని విశ్వసించలేదు. సజ్జల రామకృష్ణారెడ్డి పై నమ్మకం పెట్టుకొని ఏకంగా పొలిటికల్ అడ్వైజరీ కమిటీ అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టారు.సజ్జల రామకృష్ణారెడ్డి ఎక్కడో సాక్షి ఎడిటోరియల్ డైరెక్టర్ గా ఉండేవారు. అటువంటి వ్యక్తిని తెచ్చి పార్టీ కార్యక్రమాలను అప్పగించారు. పార్టీ అధికారంలోకి రావడంతో ప్రభుత్వంలోనూ కీలక బాధ్యతలు కట్టబెట్టారు. చివరకు పార్టీలో కూడా విశేష హక్కులు కల్పించారు. కానీ జగన్మోహన్ రెడ్డి తో నడిచిన నేతలకు ఇది మింగుడు పడని విషయం. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సీనియర్లు సజ్జల విషయంలో భిన్నభిప్రాయాలతో ఉన్నారు. అసలు రాజకీయాలతో సంబంధం లేని సజ్జలను తమపై రుద్దడాన్ని ఎక్కువమంది వ్యతిరేకిస్తున్నారు. గత ఐదేళ్ల వైసిపి అధికారంలో ఉండేటప్పుడు ఏ నిర్ణయం అయినా చెల్లి పోయింది. కానీ ఇప్పుడు సజ్జలను తమపై వేయడం ఏమిటన్న అభిప్రాయం సీనియర్లలో ఉంది.తెలుగుదేశం పార్టీకి పోలిట్ బ్యూరో ఉంది. దానిలో దాదాపు 30 మంది వరకు సభ్యులు ఉన్నారు. దానికి అధ్యక్ష పదవి అంటూ లేదు. పార్టీ అధినేత చంద్రబాబు.. పొలిట్ బ్యూరో సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ఆయన మార్గదర్శకంలోనే అత్యున్నత సమావేశంలో రాజకీయ నిర్ణయాలు తీసుకుంటారు. కానీ ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ లో అందుకు భిన్నం జరుగుతోంది. ఏకంగా ఆ కమిటీ అధ్యక్ష బాధ్యతలను సజ్జల రామకృష్ణారెడ్డికి అప్పగించారు జగన్. ఇది ఎంత మాత్రం వైసీపీ సీనియర్లకు రుచించడం లేదు. సజ్జల తీరు వల్లే పార్టీ ఓడిపోయింది అన్నది ఎక్కువమంది అభిప్రాయం. అటువంటి వారంతా ఇప్పుడు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇదేళ్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రభుత్వం పై పెత్తనం చేశారు సజ్జల రామకృష్ణారెడ్డి. ఆయన కుమారుడు భార్గవరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగాన్ని చూసేవారు. ఈ ఇద్దరు తండ్రి కుమారులు ఆర్థికంగా బలపడ్డారు. కానీ పార్టీకి మైనస్ చేశారు అన్నది సీనియర్ నేతల అభిప్రాయం. అందుకే సీనియర్లు సజ్జల తాజా నియామకాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఎవరి తీరుతో ఓటమి చెందామో.. అటువంటి వ్యక్తికి బాధ్యతలు ఇవ్వడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. మొత్తానికైతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సజ్జల నియామకం వివాదానికి దారి తీసినట్టు ఉంది.

# ఏపీలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం

- మొదటి పేజీ తరువాయి

**రాజధాని నిర్మాణం, సీఆర్డీఏ నిర్ణయాలు**

అమరావతిలో పరిపాలన భవనాల నిర్మాణానికి సంబంధించి కూడా కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. నూతన అసెంబ్లీ భవన నిర్మాణానికి రూ. 617 కోట్లు, హైకోర్టు భవన నిర్మాణానికి రూ. 786 కోట్లు కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. టెండర్లలో ఎల్-1 బిడ్డర్లకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ (%ాశీూ%) అందజేసే అధికారాన్ని సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సీఆర్డీఏ 46వ అథారిటీ తీసుకున్న నిర్ణయాలకు కూడా కేబినెట్ ఆమోదం లభించింది.

**ఐటీ, సంక్షేమ రంగాలపై దృష్టి**

రాష్ట్రంలో ఐటీ రంగాన్ని బలోపేతం చేసే దిశగా విశాఖపట్నంలో ఐటీ హిల్-3 వద్ద ప్రముఖ సంస్థ టీసీఎస్‌కు 21.66 ఎకరాలు, ఉరుస క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 3.5 ఎకరాలు కేటాయించాలని కేబినెట్ నిర్ణయించింది. అలాగే కాపులుప్పాడలో ఉరుస క్లస్టర్స్‌కు మరో 56 ఎకరాలు కేటాయించారు. సంక్షేమ పథకాల అమలుపైనా కేబినెట్ దృష్టి సారించింది. ఈ నెల 26న మత్స్యకార భరోసా పథకం కింద అర్హులైన మత్స్యకారులకు రూ. 20,000 చొప్పున ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించినట్లు హోంమంత్రి అనిత తెలిపారు.

**ఇతర కీలక నిర్ణయాలు**

వీటితో పాటు, బలిమెల, జోలాపుట్ రిజర్వాయర్లపై 30 మెగావాట్ల సామర్థ్యంతో రెండు హైడల్ ప్రాజెక్టుల నిర్మాణానికి, పవన, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి, వచ్చే విద్యా సంవత్సరంలోగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. గుంటూరులో ఈఎస్ఐ ఆస్పత్రికి ఉచితంగా భూమి కేటాయించాలని, గ్రేహౌండ్స్ విభాగానికి కొత్తవలసలో భూమి ఇవ్వాలని, రాష్ట్రంలో భూగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కూడా మంత్రిమండలి నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు

## మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

సిట్ ఇప్పటికే కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో సోమవారం సోదాలు చేసింది. హైదరాబాద్‌లోని మూడు ప్రాంతాల్లో 50 మంది సిట్ అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఈ కేసులో కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి మూడుసార్లు అధికారులు నోటీసులు ఇచ్చినప్పటికీ ఆయన విచారణకు హాజరు కాలేదు. ఆయనను విచారిస్తే ఈ స్కామ్‌కు సంబంధించి కీలక విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈరోజు విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది.

## విశాఖ నుంచి అమరావతికి హైదరాబాద్ మీదుగా రావాలా?

- మొదటి పేజీ తరువాయి

మరో ప్రాంతానికి వెళ్లాలంటే తెలంగాణ మీదుగా వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. "ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖ నుంచి ఆంధ్రప్రదేశ్ పరిపాలన రాజధాని అమరావతి వెళ్లాలంటే తెలంగాణ రాజధాని హైదరాబాద్ మీదుగా ప్రయాణించాల్సి రావడం బాధాకరం. ఇవాళ ఉదయం 8 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టుకు వచ్చిన నేను విమానంలో హైదరాబాద్ చేరుకుని, అక్కడి నుంచి విజయవాడ విమానం ఎక్కి గన్నవరం ఎయిర్ పోర్టులో దిగేసరికి మధ్యాహ్నం ఒంటి గంట అయ్యింది. ముఖ్యమంత్రి చంద్రబాబుతో సాయంత్రం సమావేశం కావడానికి విశాఖ నుంచి బయలుదేరిన సీఐఐ, ఫిక్కీ వంటి ట్రేడ్ ప్రతినిధులు కూడా నాలానే హైదరాబాద్ మీదుగా విజయవాడ చేరుకున్నారు. విశాఖ-విజయవాడ మధ్య ఉదయం వేళల్లో నడిచే రెండు విమానాలు రద్దు చేయడంతో ఈ పరిస్థితి వచ్చింది. దురదృష్టవశాత్తు ఈరోజు మంగళవారం కావడంతో వందే భారత్ రైలు కూడా లేకపోవడంతో రెండు విమానాలు మారి విజయవాడ చేరాల్సి వచ్చింది. ఇది విశాఖ విమాన ప్రయాణికుల దుస్థితి" అంటూ గంటా శ్రీనివాసరావు వివరించారు.

## ఢిల్లీ, ముంబై రెడ్ జోన్‌లో ఉన్నాయి... ఢిల్లీలో మూడ్రోజులు ఉంటే జబ్బు ఖాయం

- మొదటి పేజీ తరువాయి

ఇవ్వాలని అన్నారు. పెట్రోల్, డీజిల్ కాలుష్యానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. వాహనాలలో ఉపయోగించే ఇంధనంలో మార్పు అవసరమని అన్నారు. భారతదేశం సుమారు రూ. 22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటోందని గుర్తు చేశారు. వాటికి ప్రత్యామ్నాయ ఇంధనాలను వినియోగించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా చేసుకొని భారత్ ముందుకు సాగుతోందని అన్నారు. విద్యుత్, నీరు, కమ్యూనికేషన్ రంగాలలో ప్రపంచస్థాయి సదుపాయాలను కల్పించడంపై దృష్టి సారించిందని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాల లాజిస్టిక్ ఖర్చులు 12 శాతం లోపు ఉంటే మన ఖర్చులు 16 శాతం ఉన్నాయని అన్నారు. వచ్చే ఏడాది చివరి నాటికి మన ఖర్చులను సింగిల్ డిజిట్‌కు తగ్గించేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## ఈ ఏడాది దేశంలో సాధారణం కంటే అధిక వర్షపాతం

- మొదటి పేజీ తరువాయి

ఐదు శాతం హెచ్చుతగ్గులు ఉండే అవకాశం ఉందని పేర్కొంది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు కొనసాగే ఈ రుతుపవనాల సీజన్‌కు సంబంధించిన వివరాలను భూ విజ్ఞాన శాస్త్ర మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఎం. రవిచంద్రన్ ఈరోజు ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. సాధారణంగా 105 శాతం నుంచి 110 శాతం మధ్య వర్షపాతాన్ని 'సాధారణం కంటే ఎక్కువ' గా ఐఎండీ వర్గీకరిస్తుంది.అనుకూల వాతావరణ పరిస్థితులు ఈ అంచనాకు దోహదం చేస్తున్నాయని ఐఎండీ వివరించింది. రుతుపవనాల సీజన్ అంతటా ఎల్ నినో-సదరన్ ఆసిలేషన్ (ఈఎన్ఎస్ఓ), ఇండియన్ ఓషన్ డైపోల్ (ఐఓడీ) వంటి కీలక వాతావరణ వ్యవస్థలు తటస్థంగా కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, 2025 ప్రారంభ నెలల్లో ఉత్తరార్ధగోళం, యూరేషియా ప్రాంతాల్లో మంచు తక్కువగా కప్పబడి ఉండటం కూడా రుతుపవనాల క్రియాశీలతను పెంచే మరో ముఖ్యమైన అంశమని తెలిపింది.సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందన్న ఈ అంచనా దేశ వ్యవసాయ రంగానికి, ముఖ్యంగా ఖరీఫ్ పంటల ఉత్పత్తికి గణనీయమైన మేలు చేస్తుందని భావిస్తున్నారు. ఇటీవలి కాలంలో నీటిమట్టాలు తగ్గిన జలాశయాలు తిరిగి పుంజుకునేందుకు ఇది దోహదపడుతుంది. సమృద్ధిగా కురిసే వర్షాలు ద్రవ్యోల్బణం తగ్గించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.వరుసగా పదో సంవత్సరం కూడా సాధారణం లేదా అంతకంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుండటం గమనార్హం. ఇది దేశ వాతావరణంలో కొంత స్థిరత్వాన్ని సూచిస్తోందని అధికారులు తెలిపారు. అయితే, దేశంలోని చాలా ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నప్పటికీ... లడఖ్, తమిళనాడు, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ స్పష్టం చేసింది. మొత్తంమీద, ఐఎండీ తాజా అంచనాలు దేశ ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా రుతుపవనాలపై ఆధారపడిన గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సానుకూల సంకేతాలని చెప్పవచ్చు.

## అలా చేస్తే పాఠశాలల రిజిస్ట్రేషన్లు రద్దు చేస్తాం

- మొదటి పేజీ తరువాయి

పాఠశాలల్లో ఫీజుల పెంపును నిరసిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. మోడల్ టౌన్‌లోని క్వీన్ మేరీ స్కూల్ యాజమాన్యం విద్యార్థులను వేధింపులకు గురి చేసిందనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో పాఠశాల యాజమాన్యం కొందరు విద్యార్థులను బహిష్కరించినట్లు తెలుస్తోంది.ఈ విషయాన్ని తల్లిదండ్రులు ముఖ్యమంత్రి రేఖా గుప్తా దృష్టికి తీసుకురావడంతో ఆమె వెంటనే స్పందించారు. పాఠశాలల్లో ఇష్టానుసారంగా ఫీజులు పెంచడం, విద్యార్థుల తల్లిదండ్రులను వేధించడం వంటి చర్యలను ఎంతమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. ఫీజుల పెంపు విషయంలో పాఠశాలల యాజమాన్యాలు కొన్ని నియమ, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అసాధారణంగా ఫీజులు పెంచరాదని, విద్యార్థులను అకారణంగా వేధించరాదని హితవు పలికారు.నిబంధనలు పాటించని పాఠశాలలపై కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ప్రభుత్వానికి ఫిర్యాదులు వస్తే సంబంధిత పాఠశాలలకు నోటీసులు పంపిస్తామని తెలిపారు. అవసరమైతే రిజిస్ట్రేషన్లు కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. పిల్లల హక్కులను కాపాడేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ప్రతి బిడ్డకు న్యాయం, గౌరవం, సరైన విద్య లభించాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదుపై అధికారులు తక్షణమే స్పందించి దర్యాప్తు జరపాలని, నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

## ప్రభుత్వ కాలేజీల్లో చదివితే మార్కులు రావనే అపోహను మీరు చెరిపేశారు

- మొదటి పేజీ తరువాయి

"మీరంతా విజేతలు, మీకు నా హ్యాట్సాఫ్. ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారు. మీ అందరితో ఇలా కూర్చోవడం నా అదృష్టం. మిమ్మల్ని చూసి చాలా గర్వపడుతున్నా" అంటూ ఆయన తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. పేదరికం కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనేదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేశారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని' పునరుద్ధరించడం వల్ల ఎంతో మంది పేద విద్యార్థులకు భారం తగ్గిందని మంత్రి గుర్తుచేశారు. తాను పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో కష్టపడి చదివానని, స్టాన్‌ఫోర్డ్‌లో ఎంబీఏ చేసి, ప్రపంచ బ్యాంకులో పనిచేశానని తన అనుభవాలను పంచుకున్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇంటర్ విద్యలో పాఠ్య, నోటు పుస్తకాల పంపిణీ, మధ్యాహ్న భోజనం పునరుద్ధరణ, ప్రిన్సిపాల్స్‌కు పదోన్నతులు వంటి అనేక సంస్కరణలు చేపట్టామని, చేయాల్సింది ఇంకా ఉందని తెలిపారు. జూన్ నాటికి విద్యాశాఖలో సంస్కరణలు పూర్తి చేసి, అభ్యాసన ఫలితాలపై (లెర్నింగ్ అవుట్‌కమ్స్) దృష్టి సారిస్తామని చెప్పారు. విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, వారిని చూసి అనేకమంది స్ఫూర్తి పొందాలని ఆకాంక్షించారు. "మీరంతా ఇప్పుడు ప్రభుత్వ విద్యకు బ్రాండ్ అంబాసిడర్లు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చు. 40 ఏళ్లలో ఎవరూ గెలవని మంగళగిరిలో నేను అనేక సవాళ్లను ఎదుర్కొని గెలిచాను. కష్టమైనా విద్యాశాఖను ఏరికోరి తీసుకున్నాను" అని అన్నారు. ఇంటర్ తర్వాత ఆసక్తి ఉన్న రంగాలను ఎంచుకోవాలని, కేవలం ఐటీ మాత్రమే కాకుండా సోలార్ ఎనర్జీ, బయో గ్యాస్ వంటి కొత్త రంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకోవాలని సూచించారు. చిన్న చిన్న అపజయాలకు కుంగిపోకుండా లక్ష్య సాధనకు కృషి చేయాలని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని, విలువలను ఎన్నడూ మర్చిపోవద్దని హితవు పలికారు.

## పవన్ 'కన్వర్టెడ్ సనాతని'

- మొదటి పేజీ తరువాయి

జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర విమర్శలు చేశారు. పవన్ కళ్యాణ్ ఒక 'కన్వర్టెడ్ సనాతని' అని ఆయన అభివర్ణించారు. ఎన్నికలకు ముందు తన వైఖరికి, ఎన్నికల్లో గెలిచి ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రదర్శిస్తున్న వైఖరికి మధ్య స్పష్టమైన తేడా ఉందని పేర్ని నాని ఆరోపించారు. పేర్ని నాని మాట్లాడుతూ, "ఎన్నికల ముందు వరకు తనకు అన్ని మతాలు, కులాలు సమానమే అని పవన్ కళ్యాణ్ చెప్పారు. కానీ ఎన్నికల్లో గెలిచి, డిప్యూటీ సీఎం అయిన తర్వాత ఆయన కాషాయ వస్త్రాలు ధరించి, తాను సనాతన ధర్మ పరిరక్షకుడినని ప్రకటించుకుంటున్నారు" అని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ అధికారికంగా ప్రకటించుకున్న 'కన్వర్టెడ్ సనాతని' అని నాని వ్యాఖ్యానించారు. గతంలో పవన్ కళ్యాణ్ బాప్టిజం తీసుకున్నారని, ముస్లిం మతాన్ని కూడా ఆచరించారని ఆరోపించిన నాని, ఇప్పుడు ఆ రెండింటినీ పూర్తిగా గాలికి వదిలేసి 'కన్వర్టెడ్ సనాతని'గా మారారని ఎద్దేవా చేశారు. "ఆయనే అధికారికంగా, సిగ్గు ఎగ్గు లేకుండా డిక్లేర్ చేసేశారు కదా. ఎన్నికల ముందేమో అన్ని మతాలు ఒకటే అన్నారు, గెలిచి పదవిలోకి వచ్చాక కాషాయ బట్టలు కట్టుకుని హార్డ్ కోర్ సనాతని, కన్వర్టెడ్ సనాతని అని ఆయనే చెప్పేశారు. కాబట్టి ఆయన్ని ప్రశ్నించడానికి ఏముంది?" అని పేర్ని నాని వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ తన వైఖరిని తానే స్పష్టం చేశారని, దీనిపై ఇక చర్చ అనవసరమని నాని చెప్పారు.

## తమిళనాడు 'స్వయంప్రతిపత్తి' కోసం కీలక కమిటీ

- మొదటి పేజీ తరువాయి

స్వయంప్రతిపత్తిపై సూచనలు చేసేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేశారు. స్వయంప్రతిపత్తి కోసం తీసుకోవాల్సిన చర్యలను ఆ కమిటీ సిఫార్సు చేయనుంది.పలు బిల్లుల ఆమోదంపై తమిళనాడు గవర్నర్, ప్రభుత్వానికి మధ్య విభేదాలు ఉన్నాయి. గవర్నర్ ఆమోదం లేకుండానే 10 చట్టాలను ప్రభుత్వం నోటిఫై చేసింది. ఈ బిల్లులపై సుప్రీంకోర్టులో సైతం స్టాలిన్ ప్రభుత్వానికి ఊరట లభించింది.

పెండింగులో పెట్టిన 10 బిల్లులు గవర్నర్ ఆమోదం పొందినట్టే భావించాలని భారత అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. దీంతో వాటికి చట్టబద్ధమైన హోదా కల్పిస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం స్వయంప్రతిపత్తిపై సూచనల కమిటీని ఏర్పాటు చేయడం గమనార్హం.

## పవన్‌కు అస్వస్థత... కేబినెట్ భేటీ ప్రారంభానికి ముందే వెళ్లిపోయిన డిప్యూటీ సీఎం!

- మొదటి పేజీ తరువాయి

అస్వస్థతకు గురయినట్లు తెలుస్తోంది. దాంతో ఆరోగ్యం సహకరించక సమావేశం ప్రారంభమయ్యేలోపే అక్కడి నుంచి క్యాంపు ఆఫీస్‌కి వెళ్లిపోయినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన క్యాంపు కార్యాలయంలోనే విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. గతంలోనూ జనసేనాని అనారోగ్యం వల్ల మంత్రివర్గ భేటీలకు గైర్హాజరైన విషయం తెలిసిందే.

# కనీస అక్షర జ్ఞానం పొందాలి

## మన్యం జిల్లా కలెక్టరు ఏ.శ్యామ్ ప్రసాద్...




**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, ఏప్రిల్ 15 :** జిల్లాలో వయోజన విద్యా కార్యక్రమం క్రింద శిక్షణ పొందే వారికి కనీస అక్షర జ్ఞానం ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం క్రింద చదవడం, రాయడం, పుస్తకాలు నిర్వహణ, ప్రయాణ సమయంలో అసౌకర్యానికి గురికాకుండా ఉండటం, ఫోన్ లో వచ్చే సమాచారం అర్థం చేసుకోవడం వంటి కనీస పరిజ్ఞానం ఉండాలన్నారు. ఉల్లాస్ మొదటి దశలో గతంలో 23,944 మంది అక్షరాస్యులు అయ్యారని చెప్పారు. ప్రస్తుత దశలో 25,579 మంది నిరక్షరాస్యుల్ని ఇందులో చేర్చడం జరుగుతుందని ఆయన చెప్పారు. మే 5వ తేదీ నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నిరక్షరాస్యులకు బోధనా తరగతులు ప్రారంభం అవుతుందని అన్నారు. ఇందులో డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులను ముందుగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు డ్వాక్రా సంఘాల సభ్యుల్లో చదువుకున్న వారిని బోధించడానికి వాలంటీర్లుగా వినియోగించాలని ఆయన సూచించారు. ఒకరు పదిమందికి మాత్రమే చెప్పే విధంగా తరగతులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు.

వయోజన విద్య జిల్లా నోడల్ అధికారి వైకుంఠ రావు మాట్లాడుతూ ఈనెల 16 నుండి 24వ తేదీ వరకు నిరక్షరాస్యుల సర్వే జరుగుతుందని చెప్పారు. 29వ తేదీన మండల స్థాయిలో మండల పరిషత్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, వెలుగు ఏపీఎంలతో అవగాహన సమావేశం జరుగుతుందని, మే రెండవ తేదీన గ్రామస్థాయిలో సమావేశం జరుగుతుందని చెప్పారు. బోధనా తరగతులు సాయంత్రం ఐదు నుంచి ఏడు గంటల వరకు జరుగుతుందని ఆయన చెప్పారు. తరగతులు అంగన్వాడీ కేంద్రాలు, సామాజిక భవనాల్లో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు కార్యక్రమంలో ఐసిడిఎస్, మెప్మా, పంచాయితీ కార్యదర్శులు, విద్యాశాఖ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ పి కనకదుర్గ, జిల్లా పంచాయతీ అధికారి టి కొండలరావు, సమగ్ర శిక్ష ఏపీసి ఆర్ తేజేశ్వరరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ప్రత్యేక సదరం శిబిరం

- **మండల అభివృద్ధి సమావేశ కార్యాలయంలో దివ్యాంగులు హాజరు కావాలి.**
- **ఇన్చార్జి ఎంపీడీవో సూర్యనారాయణమూర్తి.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 15.** ముంచంగిపుట్టు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం దివ్యాంగులకు ప్రత్యేక సదరం శిబిరాని ఏర్పాటు చేస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి వి సూర్యనారాయణ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అవసరమైన పరికారములను ఉచితంగా అందించేందుకు వారి నుండి దరఖాస్తులు కోరుతోందన్నారు. సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు వంటి పూర్తి వివరాలతో సదరం శిబిరానికి హాజరై వారి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. శిబిరంలో దివ్యాంగులకు, వారితో వచ్చిన సంరక్షకులకు భోజన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని మండల దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పెన్ పవర్ ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా విశ్వకర్మయోజన

# పథకాల అమలు తిరు మరియు పురో గతి పై సమీక్ష






- **జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయుటకు చర్యలు**
- **పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు పాటించాలి**
- **జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, ఏప్రిల్ 15 :** జిల్లా ను పారిశ్రామికంగా అభివృద్ధి చెందుటకు, పరిశ్రమల స్థాపనకు అవసరమైన చర్యలు స త్వరమే తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులకు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సా హక కమిటీ డీఐఈపీసీ,జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భం గా గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏక గవాక్ష విధానం క్రింద ఈ జిల్లా ఏర్పడినప్పుడు నుండి ఇప్పటివరకు 2,1,77 దరఖాస్తులు వివిధ శాఖల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోగ వాటిలో 2,077 ధరఖాస్తులను అమోదించడం జరిగిందని తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల అనుమతులు యొక్క వివరాలను వివిధ శాఖల అధికారుల తో మాట్లాడి నిర్ణిత సమయంలో అమోదించా లని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ద్వారా జిల్లాలో 41 పరిశ్రమలకు సంబందించిన వివిధ రాయతీల కొరకు 121 దరఖాస్తులకు గాను 12.91 కోట్ల రూపాయలకు కమిటీ లో ఆమోదం తెలిపామ న్నారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా కార్యక్ర మం మరియు ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాల అమలు తిరు మరియు పురోగతి పై సమీక్షించారు. సురక్షిత తనిఖీ –ప్రమాదకర, హానికర పరిశ్రమల తనిఖీల పై సమీక్షా నిర్వ హించారు 2024 అక్టోబర్ 1 నుండి ఇప్పటి వరకు మొత్తం 196 పరిశ్రమలకు గాను 160 పరిశ్రమలకు తనిఖీలు చేయడం జరిగిందని, తనిఖీలలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు ఆ పరిశ్రమలకు 420 పని తిరు మెరుగుదల సూచనలను ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపా రు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పనా సంస్థ (ఎ పి ఐ ఐ సి ) వారు నూతనం గా మంజూరు చేయబోవు స్థలాల పై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి నెల జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుంద ని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు

ఈ సమావేశంలో అనకాపల్లి రెవెన్యూ డివిజన ల్ అధికారి షేక్.అయిషా, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి.ఆది శేషు, ఎ.పి.ఐ.ఐ.సి జి ఎమ్. ఎస్ నరసింహారావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇ.ఇ. ముకుందా రావు, జిల్లా రిజిస్ట్రార్ మన్మథరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఆర్.వెంకటరమణ, జిల్లా రవాణా శాఖ అధికారి మనోహర్, ఇతర జిల్లా అధికారులు, తదితరు లు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ ద్వారా తాగునీటి సరఫరా




## గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి

## సర్పంచ్ దురియా పుష్పలత

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 15: -** మండల కేంద్రంలోవేసవిని దృష్టిలో ఉంచుకుని పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేయడం జరుగుతుందని సర్పంచ్ దురియాపుష్పలత అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూపంచాయతీలోని మిగిలిన గ్రామాలతో పోల్చి చూస్తే చింతపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే వేసవిలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉంటుందన్నారు. ఆ సమస్యను అధిక మించేందుకు ప్రతి ఏటా ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే గ్రామంలో పురవీధులలో ప్రతిరోజు నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. నేడు ముఠాదారి వీధి , సాడిపేట వీధిలో నీటి సరఫరా జరుగుతుందని ట్యాంకర్ల ద్వారా నీటిని అందించే కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు

# గ్రామ దేవత పైడితల్లి అమ్మవారి ఉత్సవం



వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**పద్మనాభం.పెన్ పవర్, ఏప్రిల్ 15.** :మండలంలోని గందవరం గ్రామంలో మంగళవా రం జరిగిన గ్రామ దేవత పైడితల్లి అమ్మవారి పండగ గ్రామ ప్రజలు వేకువ జాము నుంచి క్యూ లైన్ లో నిల్చని, అమ్మవారి కి పసుపు కుంకుమ లు ధూప దీప నైవేద్యాలతో పూజలు చేసి తీర్థప్ర సా దాలు స్వీకరించారు,పండుగ పురస్కరిం చుకొని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండుట ఎండలో వచ్చిన బంధుమిత్రులకు మ జ్జిగ పంపిణీ చేయడంతో ఉపశమనం కలిగింద ని పలువురు వాపోయారు.

# బెహరాను సత్కరించిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం





**గోపాలపట్నం, పెన్ పవర్, ఏప్రిల్ 15 :** స్థానిక కుమారి కళ్యాణమండపంలో శ్రీ పైడిమాంబ నాయి బ్రాహ్మణ సేవా సంఘం బెహరా భాస్కరరావు ఘనంగా సత్కరించి, సన్మానించారు. గోపాలపట్నం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు, అధ్యక్షులు సదరపు కోటేశ్వరరావు, నరవ నాగేశ్వరరావు, అధ్యక్షులు పెదపూడి త్రినాథరావు, జనరల్ సెక్రెటరీ పెదపూడి రాజు, జాయింట్ సెక్రెటరీ కోట కన్నారావు, వైస్ ప్రెసిడెంట్ కొడమంచిలి రాజు, ముఖ్య సలహాదారుడు జొన్నాడ శ్రీనివాసరావు, క్యాషియర్ కొడమంచిలి రవి, ఆర్గనైజర్ పి.లోవరాజు లను బెహరా భాస్కరరావు అభినందించారు. అలాగే కమిటీ సభ్యులందరూ బెహరా భాస్కరరావుని ఘనంగా సత్కరించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఆరిపాక పెంటారావు, చల్లపల్లి అప్పలరాజు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కందికొప్పు గోవిందు, మాజీ నాయి బ్రాహ్మణ డైరెక్టర్ వెంపటాపు నూకరాజు, విశాఖ జిల్లా అధ్యక్షులు నరవ పైడిరాజు తెలుగుదేశం పార్టీ సాధికారత కమిటీ దేవగుప్త రమేష్, సిటీ అధ్యక్షులు ఎ.సుబ్బారావు, విశాఖ సిటీ క్యాషియర్ పతివాడ రామకృష్ణ, దొండపర్తి అధ్యక్షులు గులిమి నారాయణరావు, బి. ఆదిమని, గులిమి వెంకటరావు పాల్గొన్నారు.

# రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న గిరిజనులు





**గుమ్మలక్ష్మీపురం. ఏప్రిల్ 15 పెన్ పవర్:**మంత్ర జొల్ల గ్రామం 98 గడపలు ఉన్న గ్రామం. తరాలు మారిన ఈ గ్రామం అభివృద్ధికి ఆమేడు దూరంలో ఉంది.

గుమ్మలక్ష్మీపురం మండలం చిన్న గీసాడ పంచాయతీ. మంత్రజొల్ల గ్రామం. ఈ గ్రామానికి సరైన రహదారి లేకపోవడంతో గ్రామస్తులం కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులకు గురవుతున్నాం. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.

కొండ దిగువన ఉన్న పాములు గీశాడ గ్రామం నుండి.సుమారుగా రెండున్నర

కిలోమీటర్లు కొండ పైకి ఎక్కితే గాని గ్రామానికి చేరుకోలేము. అని గ్రామస్థులు వాపోతున్న. అలాగే ఆరోగ్యం బాగులేకపోయినా.గర్భిణీలు ప్రసవ నొప్పులు వచ్చిన ఎలాంటి అత్యవసరమైన సరే డోలిమోతలతోనే ఏరియా ఆసుపత్రికి తీసుకొని వెళ్లవలసిందేనాని. ఆవేదన వ్యక్తం చేశారు.

గత 2016 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్:- డాక్టర్ హరిలాల్ జవహర్. అలాగే ప్రాజెక్ట్ ఆఫీసర్. మా గ్రామాన్నికి కాళీ నడకలో వచ్చి సందర్శించి తక్షణమే రహదారి. అలాగే స్కూలు మంజూరు చేశారు. అతి తక్కువ సమయంలోనే పనులను వేగం వంతం చేసి పూర్తి చేశారు. అని గ్రామస్తులు అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ అలాగే పిఓ గారు మా గిరిజన గుండెల్లో నిలిచిపోయారని ఆనందం వ్యక్తం చేశారు..అయితే అప్పటినుండి ఇప్పటివరకు మా రహదారి మరమ్మతులు గాని. మా గ్రామాన్ని ని పట్టించుకునే నాధుడే లేడు. మా గిరిజన గ్రామంలో ఉత్పత్తి అయ్యే అటవీ పంటలను అమ్ముకునేందుకు అలాగే నిత్యవసర వస్తువులు కొనుక్కునేందుకు వారపు సంతకు వెళ్లాలంటే సుమారుగా రెండున్నర కిలోమీటర్ల దూరం కాలినడకన నడిచి వెళ్లాల్సి వస్తుంది అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు అదే ప్రభుత్వం వచ్చింది కాబట్టి మాకు మళ్లీ రోడ్డు సౌకర్యం త్రాగునీరు వంటి సమస్యలు అన్నీ కూడా పరిష్కారం చేస్తారని. గ్రామస్తులు ఆశాభావంతో పత్రికా ద్వారా తెలియజేశారు.

# శ్రీ పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్న నగర మేయర్





**విశాఖ దక్షిణం పెన్ పవర్ ఏప్రిల్ 15 :** విశాఖ నగర పరిధిలోని పెదగదలి అలాగే పెదవాల్తేరు లో కొలువై ఉన్నశ్రీశ్రీశ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మ వార్ల వార్షిక మహోత్సవ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కుటుంబ సమేతంగా మంగళ వారం పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. నగర మేయర్ మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ కనకచెట్టు పోలమాంబ అమ్మవార్ల వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొ నడం సంతోషాన్ని ఇచ్చిందని అమ్మవారికి కుం కుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్నామని, అ మ్మవారు నగర ప్రజలను కాపాడాలని నగరా భివృద్ధి జరిగేటట్లు చూడాలని వేడుకున్నట్లు ఆమె తెలిపారు.అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని అందించారు.

ఈ పండగ మహోత్సవంలో గ్రామ కమిటీ సభ్యు లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోలమాంబ అమ్మవారి భక్తులకు ఉచిత ప్రసాదం పంపిణీ





**విశాఖ దక్షిణం ,పెన్ పవర్, ఏప్రిల్ 15** :శ్రీ శ్రీ శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవం లో మంగళవారం ఎం వి ప్రణవ్ గోపాల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత ప్రసాదం భారీ ఎత్తున పంపిణీ చేశారు. ఆలయం సమీపంలో మంగళవారం ఉదయం ఉచిత ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శాసన సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు గారు, వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ గారు, టీడీపీ యువ నాయకుడు వెలగపూడి ప్రతాప్ రుద్ర తదితరులు ప్రారంభించారు. పెద్ద ఎత్తున అమ్మవారి ఆలయానికి వచ్చిన భక్తు లకు చక్రపొంగలి, పులిహోర వంటివి అందించా రు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమా రు 8 వేల మందికి పైగా భక్తులకు ఈ ఉచిత ప్రసాదం పంపిణీ చేశారు.భక్తులకు పోలమాంబ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఇరువురు ఆకాంక్షించారు. ఎం వి ప్రణవ్ గోపాల్ చారిట బుల్ ట్రస్ట్ ప్రతినిధులు వినయ్, రతన్ కాంత్, విజయ్ కుమార్, హరీష్ కుమార్, అభి, ప్రదీప్, సంతోష్, ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొ న్నారు.

# మెరుగైన విద్య ను అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

పాఠశాల కాంపౌండ్ వాల్స్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్,కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గారు.





**కురుపాం , పెన్ పవర్, ఏప్రిల్-14,** ప్రభుత్వ పాఠశాలాల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జగదీశ్వరీ అన్నారు. మంగళవారం కురుపాం మండలంలోని పెదగొత్తిలి పంచాయితీ కేంద్రం పరిధిలోని కోలిసగూడ, ఆరికకొరిడి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన స్కూలు కాంపౌండ్ వాల్స్ ను మంగళవారం ప్రభుత్వ విప్ , కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు నాయకత్వం లో విద్యా వ్యవస్థకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అనంతరం పెదగొత్తిలి పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ తాడంగి లోకనాథం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. అంతకుముందు పెదగొత్తిలి గ్రామంలో ఎమ్మెల్యే కి మహిళలు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. సమావేశం అనంతరం ప్రజలనుండి వినతులను స్వీకరించడం జరిగింది. వినతులు పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. గ్రామ మహిళా మండలి సభ్యులు ఎమ్మెల్యే కి చిరు సన్మానం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కలిశెట్టి కొండయ్య, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, స్థానిక సర్పంచ్ తాడంగి లోకనాథం, మాజీ ఎంపీపీ రమణమూర్తి, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అడ్డాకుల నరేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు రంజిత్ కుమార్ నాయకో, మాజీ సర్పంచ్ బి. అనసూయ, మాజీ ఎంపిటిసి ఎన్. పద్మావతి, నాయకులు సింహాచలం, విప్లవ్ కుమార్ ,ఆనందరావు, శంకర్, రామకృష్ణ, ఎంపీడీవో ఉమామహేశ్వరి, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హెూంగార్డ్సుకు కో-ఆపరేటివ్ వ్యక్తిగత రుణాల పెంపు




- మ్యారేజ్ రుణాలను రూ. 1 లక్ష నుండి రూ.2 లక్షలకు పెంపు
- హెూంగార్డ్సు ఆర్థిక అవసరాలకు అండగా కో-ఆప రేటివ్ క్రెడిట్ సొసైటీ
- హెూంగార్డ్సుకు కో-ఆపరేటివ్ వ్యక్తిగత రుణాల పరిమితిని సభ్యుల అంగీకారంతో
- రూ.75,000/- లు నుండి రూ.1 లక్షకు పెంచిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,
- హెూంగార్డు తీసుకున్న రుణాలపై వడ్డీ రేటును 6 శాతం నుండి 4.08 శాతంకు తగ్గించిన
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం ఏప్రిల్ 15** :విజయనగరం జిల్లా పోలీసుశాఖలో పని చేస్తు న్న హెూంగార్డ్సు కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ స ర్వ సభ్యుల సమావేశం జిల్లా ఎస్పీ వకుల్ జిం దల్, ఐ.పి.ఎస్.ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కా ర్యాలయంలో ఏప్రిల్ 15న నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ము ఖ్యఅతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భం గా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - పోలీ సు సిబ్బంది సంక్షేమంతోపాటు హెూంగార్డ్సు సంక్షేమానికి కూడా చర్యలు చేపడుతున్నామ న్నారు. ఇందులో భాగంగా హెూంగార్డ్సు ఆర్థిక అవసరాలను తీర్చుకొనేందుకు గాను హెూం గార్డు కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చే యబడిందన్నారు. తక్కువ వడ్డీతో కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా రుణాలను మంజూరు చే సి, వారి ఆర్థిక అవసరాలకు అండగా హెూంగా ర్డ్సు కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ నిలుస్తుందన్నా రు.ఈ రుణాలతో హెూంగార్డ్సు పిల్లల చదువు లు, వివాహాలు, గృహ నిర్మాణాలు, ఇంటి రిపే ర్లు, అత్యవసర వైద్య ఖర్చులు మరియు ఇతర ఆర్థిక అవసరాలను తీర్చుకోగలుగుతున్నార న్నారు. ఈ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా 2023-24 సంవత్సరంకు వచ్చిన ఆదాయ, వ్య యాలను, పోలీసు సంక్షేమానికి తీసుకున్న చర్య లను సొసైటీ సభ్యులకు హెూంగార్డ్సు కో-ఆపరే టివ్ క్రెడిట్ సొసైటీ సెక్రటరీ ఎం.సుశీల సభ్యు లకు వివరించారన్నారు. హెూంగార్డ్సు తీసుకు న్న సభ్యత్వం, సర్వీసు ఆధారంగా తక్కువ వడ్డీకే వ్యక్తిగత రుణాలను మంజూరు చేస్తు న్నామన్నారు. హెూంగార్డ్సు సంక్షేమాన్ని దృష్టి లో పెట్టుకొని కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా అందిస్తున్న వ్యక్తిగత రుణాలను రూ.75,000/- నుండి రూ. 1 లక్ష రూపాయలకు, వ్యక్తిగత లేదా పిల్లల వివాహాలకు ఇప్పటి వరకు మంజూరు చేస్తున్న రుణాల పరిమితిని రూ.1 లక్ష నుండి రూ.2 లక్షలకు పెంచుతున్నామన్నారు. అదే విధంగా రుణాలపై ఇంత వరకు విధిస్తున్న 6 శాతం వడ్డీని 4.08 శాతంకు తగ్గిస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వ సభ్య సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు హెూంగార్డ్సు సంక్షేమానికి ఎంతో మేలు చేయనున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో సొసైటీని మరింత అభివృద్ధి, ప్రగతి పథం వైపు నడిపించేందుకు సభ్యుల నుండి సలహాలను, సూచనలను స్వీకరించిన ట్లుగా, ప్రతీ మాసం సొసైటీ సెక్రటరీ, డైరెక్టర్లుతో సమావేశం నిర్వహించి, ముఖ్యమైన విషయా లను చర్చించి, నిర్ణయాలు చేపడతున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు.ఈ సర్వ సభ్య సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) పి.సౌమ్యలత, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కె.చౌదరి, ఆర్ఎస్ఐ ఎన్. గోపాల నాయుడు, ఇతర పోలీసు అధికారులు, కో-ఆప రేటివ్ సెక్రటరీ ఎం.సుశీల, ఎం.నీలకంఠంనాయు డు, డైరెక్టర్లు శంకరరావు, గోపాలరావు, పి.రమ ణ, వి.మహేశ్వరరావు, పి.బంగారురాజు మరి యు హెూంగార్డ్సు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక సందర్శన



- అసాంఘిక చర్యలూ జరగకుండా క్రైమ్ పోలీసు లు పోలీసింగ్ చేయాలనీ
- నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చీ

**క్రైమ్ బ్యూరో,పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 15 :** నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్ ను మరోమారు ఆక స్మికంగా సందర్శించారు.స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సి.పి స్టేషన్ మొత్తం నిశితంగా పరిశీలించి స్టేషన్ పరిసర ప్రాంతా లను వ్యర్థాలతో నింపకుండా, ఆయా ఖాళీ ప్రాంతాలను శుభ్రము చేయించి, మొక్కలు నాటాలని ఆదేశించారు, స్టీల్ ప్లాంట్ స్టేషన్ పరిధిలో గల అన్ని సెక్టర్లలో యెటువంటి దొంగ తనాలు, అసాంఘిక చర్యలూ జరగకుండా క్రైమ్ పోలీసులు పోలీసింగ్ చేయాలనీ, సీసీ టీవీ కెమెరాలు మరిన్ని వినియోగించు విధ ముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ యొక్క ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాలనీ, స్టేషన్ పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్ప ష్టమైన అదేశాలు జారీ చేశారు.స్టేషన్ ఆవర ణలో పలు కేసులతో పెండింగ్ లో ఉన్న వాహ నాలను పరిశీలించి, వాటిని డిస్పోస్ చేయుట కు అవసరమైన చర్యలు తక్షణం చేపట్టాలని ఆదేశించారు, అనంతరం పలు ఫైళ్ళను పరిశీ లించి, పెండింగ్ కేసులు తక్షణం పరిష్కరించా లని తెలిపారు, అన్ని రిజిస్టర్లు ఎల్లవేళలా అప్డే ట్ గా ఉండాలని ఆదేశించారు.



# తోకరాయి గ్రామస్తులకు పునరావసంకల్పించాలని కలెక్టర్ కు వినతిపత్రం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్15:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దారకొండ పంచాయతీలో గత సంవత్సరం అకాల వర్షాలు,కొండచరియాలు విరిగిపడటం వలన పలు గ్రామాలు తీవ్రంగా నష్టపోయాయి. దారకొండ పంచాయతీకి చెందిన తోక రాయి గ్రామం కూడా నష్టపోయింది. తోక రాయి గ్రామానికి తుఫాన్ సంభవిస్తే ప్రమాదం పొంచి ఉందని, కావున ప్రభుత్వం వారు స్థలం చూపిస్తే ఆ ప్రాంతాలలో గృహాలు నిర్మించుకుంటామని గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఎంపీపీ బోయిన కుమారిలతో కలిసి వెళ్లి జిల్లా కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు. అలాగే ఆర్వి నగర్- పాలగెడ్డ రహదారి నిర్మాణం పనులు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా 5,98,710 మందికి ఇల్లు మంజూరు తాతయ్య బాబు.



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 15:** చోడవరం నియోజకవర్గం బుచ్చయ్యపేట మండలం వడ్డాదిలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు విలేకరుల సమావేశంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పేదవాడికి సొంత ఇల్లు నిర్మాణమే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి లక్ష్యమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5,98,710 మందికి ఇళ్లు మంజూరు చేసినట్లు తాతయ్య బాబు తెలిపారు. ఎస్సీ 1,57,383 ఎస్టీ 45,766 బీసీ 3,73,204 మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. బీసీ, ఎస్సీలకు అదనపు రూ.50వేలు చొప్పున, ఎస్టీలకు రూ.75వేల చొప్పున ఇస్తామన్నారు. గృహ నిర్మాణాల కోసం మొత్తంగా రూ.3,219 కోట్లు అదనంగా ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అన్నారు.

# అకాల వర్షంతో.ఇళ్లల్లోకి ప్రవేశంచిన నీరు నిండిన పంటపొలాలు.





**బీభక్షంగా గాలులు**

**నష్టపోయిన మామిడి రైతులు**

**వంగర పెన్ పవర్ఏప్రిల్15:**వాతావరణం ఒక్కసారిగా మారిపోయి.మంగళ వారంఉదయం నుంచి ఎండ,మబ్బులతోఉన్నమేఘాలు మధ్యాహ్నం 2 గంటలుఅయ్యేసరికి తావర ణంఒక్కసారిగా మారిపోయింది.మేఘావృతమై ఏక ధాటిగారెండు (2) గంటలు వరకూ వర్షం కురవడంతోమురుగు నీటి కాల్వ లుద్వారా నీరు బయటకు పోలేక ఇళ్లల్లోకినీరు ప్రవేశించటంతోకొంతవరకూ ఇబ్బందులకు గురయ్యారు.అధికఉష్ణోగ్రతలు నమోదుకావటంతోప్రజలుఇబ్బందులుఎదుర్కొన్నారు.మధ్యాహ్నానికి వరుణుడు కరుణించి వర్షం ఏకధాటిగా పడటంతో ప్రజలుఎండ నుంచి ఉపశమనం లభించింది.అయి తే ఈ అకాల వర్షాల కారణంగా అన్నదాతలు కొందరు.ఆందోళన చెందుతున్నా,మరికొందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నువ్వుతదితర పంటలకునష్టం వాటిల్లినా,వరి,మొక్క జొన్న తదితర పంటలకు ఎంతో ఉపయోగంగాచెప్ప కతప్పదు. అలాగే వర్షంతో పాటు బీభత్సంగా గాలులు విచడంతో మామిడికాయలు నేలమట్టమైమామిడి రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు చెబుతున్నారు.మద్దువలస సెంటర్ లో మురుగు నీటికాల్వ లు పూడికలతో నిండి పోవటంపోవటంవల్ల అకాల వర్షం కారణంగాఆ వర్షం నీరుఇళ్లల్లోకి ప్రవేశించి ఇబ్బందులకు గురిచేసింది.మండలంలో అన్ని గ్రామాల్లోవర్షం కురిసి నట్లు సమాచారం. ఈ దినం కురిసినవర్షంవల్ల ప్రజలు ఎంతో వేడిమి నుంచి ఏంతో ఉపశమనం కలిగిందని చెప్పాలి.



---

## గొర్లివానిపాలెం పంచాయతీకి లారస్ ల్యాబ్స్ ట్రాక్టర్ వితరణ.





**పరవాడ ( పెన్ పవర్) ఏప్రిల్ 15:** మండలం, గొర్లి వానిపాలెం పంచాయితీకి చెత్తను తరలించే ట్రాక్టర్ ను లారస్ ల్యాబ్స్ సీఈఓ చావా సత్యనారాయణ ఆ గ్రామ సర్పంచ్ తనయుడు గొర్లి గోపికి మంగళవారం అందజేశారు. అనంతరం గ్రామపంచాయతీ అభివృద్ధికి లారస్ ల్యాబ్స్ చేస్తున్న సహాయాన్ని సీఈఓకి గోపి వివరించారు. గ్రామంలో ఆలయాల నిర్మాణానికి, రహదారుల అభివృద్ధికి లారస్ ల్యాబ్స్ చేస్తున్న కృషిని గోపి కొనియాడారు. ఈ సందర్భంగా సీఈఓ కి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ చావా నరసింహారావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొర్లి రామారావు ,వార్డ్ మెంబర్ లు పోలిరెడ్డి అప్పారావు, పైల అప్పారావు పంచాయతీ కార్యదర్శి తరుణ , పోలిరెడ్డి వెంకట్రావు లారస్ ల్యాబ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16,17 తేదీల్లో 90 మంది చెందిన వికలాంగుల పెన్షన్లకు రాజాం ఏరియా హాస్పిటల్ లో రీవెరిఫికేషన్.

**ఎంపీడీఓ లోపింటి త్రినాధులు.**



**వంగర పెన్ పవర్ఏప్రిల్ 15:**వంగర మండలంలో దిగువ తెలిపిన గ్రామాల్లో ఇదివరకు వికలాంగుల పెన్షన్ పొందుతున్న వారికి రాజాం ఏరియా హాస్పిటల్ లో రీ వెరిఫికేషన్ జరుగునని ఎంపీడీవోలు లోపింటి త్రినాధులు తెలిపారు. బుధవారం, మరియు గురువారం ఈ వెరిఫికేషన్ అనగా 16/04/ 2025 మరియు 17/04 /2025 తేదీల్లో ఈ దిగువ పంచాయతీలకు సదరన్ ఆర్తో రీవెరిఫికేషన్ చేయబడును

అరసాడ -15 పెన్షన్ లు (16/04/2025)

భాగంపేట- 15 పెన్షన్ లు (16/04/2025)

కేసి- హెచ్ పల్లి 10(16/04/2025),8(17/04/2025)=18 పెన్షన్

లుకింజంగి-8 పెన్షన్ లు (17/04/2025)

కోనంగపాడు- 21 పెన్షన్ లు (17/04/2025)

కొప్పర- 8(17/04/2025) కొప్పరవలస- 5 పెన్షన్ లు (17/04/2025)

కావున సదరు తేదీల్లో సంబంధిత ధ్రువ పత్రములతో వికలాంగులు హాజరు కావాలని ఎంపీడీఓ తెలిపారు.

## పంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎంపీ ఎమ్మెల్యేలకు వినతిపత్రం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 15:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం లకవరపుపేట పంచాయతీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని స్థానిక సర్పంచ్ కంకిపాటి వీరేంద్రప్రసాద్ ఎంపీటీసీ మొట్టడం సత్యనారాయణ లతో కలిసి పాడేరులో ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకు, ఎంపీ గుమ్మడి తనూజ రాణికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు, ఎంపీ తనూజ రాణి స్పందిస్తూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ఎమ్మెల్యే నిధుల నుండి 10 లక్షల రూపాయలు పంచాయతీ అభివృద్ధికి కేటాయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని, అలాగే ఎంపీ నిధుల నుండి కమ్యూనిటీ భవనానికి నిధులు కేటాయిస్తామని ఎంపీ హామీ ఇచ్చారని సర్పంచ్ వీరేంద్రప్రసాద్ మీడియాకు తెలిపారు. ఎంపీ ఎమ్మెల్యేలను కలిసిన వారిలో ఎంపీపీ బోయిన కుమారి, మండల వైసీపీ అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్, సర్పంచులు దేశగిరి నాగులమ్మ, బొబ్బిలి లక్ష్మి, ఎంపీటీసీలు రాజులమ్మ, కాసులమ్మ, వైసిపి నాయకులు కె.రామారావు,కే.రాంబాబు తదితరులు ఉన్నారు.

## ఎంపీ,ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేలను కలిసిన వైసిపి మండల అధ్యక్షుడు





కంకిపాటి గిరిప్రసాద్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 15:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతనంగా వైసీపీ మండల అధ్యక్షులుగా నియమితులైన కంకిపాటి గిరిప్రసాద్ తో కలిసి పాడేరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దల్ని ఎమ్మెల్యే మత్స్య రస విశ్వేశ్వరరాజును, ఎంపీ గుమ్మడి తనుజ రాణిని, మాజీ శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిశారు. గూడెం కొత్త వీధి మండలానికి సంబంధించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన కంకిపాటి గిరిప్రసాద్ పరిచయ కార్యక్రమం నిమిత్తం వారిని కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ,ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేలకు దుస్సాల్వతో సన్మానించారు.ఎమ్మెల్యే ఎంపీ మాజీ ఎమ్మెల్యేల ఆశీస్సులు పొందటానికి వారి సూచనలు సలహాలు తీసుకోవడానికి వారిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు జీకే వీధి వైసీపీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరి ప్రసాద్ మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచులు దేశగిరి నాగులమ్మ, బొబ్బిలి లక్ష్మి, కంకిపాటి వీరేంద్ర ప్రసాద్, ఎంపీటీసీలు కృష్ణమూర్తి, రాజులమ్మ,కాసులమ్మ, సత్యనారాయణ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన రావాలమ్మా పండుగ

**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 15:**చోడవరం మండలం శేమునపల్లి గ్రామము లో రావాలమ్మా పండుగ గనంగా జరిగింది ఉదయం 6 గంటల నుంచి అమ్మవారికి దూపదీప నైవేద్యలు గ్రామ ప్రజలు అందించారు, ఈ పండగకు ముఖ్య అతిదులుగా రాష్ట్ర పిఏసీఎస్ ఎక్స్ చైర్మన్ దాడి. వెంకట సూర్యనారాయణ (బాబు ), టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ. నాగ గంగాధర్, ఎక్స్ సర్పంచ్ దాడి. జయప్రకాష్,గ్రామ జనసేన అధ్యక్షులు ప్రశాంత్, జనసేన యూత్ ప్రెసిడెంట్ యల్లపు. సురేష్.టీడీపీ పార్టీ పెద్దలు దాడి. రమేష్, దాడి. వెంకట



అప్పారావు, దాడి. కోటి, యల్లపు. రమేష్ తదితరులు పాల్గున్నారు

## ఘనంగా జరిగిన రావాలమ్మా పండుగ



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 15:**చోడవరం మండలం శేమునపల్లి గ్రామము లో రావాలమ్మా పండుగ గనంగా జరిగింది ఉదయం 6 గంటల నుంచి అమ్మవారికి దూపదీప నైవేద్యలు గ్రామ ప్రజలు అందించారు, ఈ పండగకు ముఖ్య అతిదులుగా రాష్ట్ర పిఏసీఎస్ ఎక్స్ చైర్మన్ దాడి. వెంకట సూర్యనారాయణ (బాబు ) గారు, మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడా. నాగ గంగాధర్, ఎక్స్ సర్పంచ్ దాడి. జయప్రకాష్,గ్రామ జెనసేన అధ్యక్షులు ప్రశాంత్, జెనసేన యూత్ ప్రెసిడెంట్ యల్లపు. సురేష్.టీడీపీ పార్టీ పెద్దలు దాడి. రమేష్, దాడి. వెంకట అప్పారావు, దాడి. కోటి, యల్లపు. రమేష్ తదితరులు పాల్గున్నారు

## ఎమ్మెల్యే దంపతులతో ప్రత్యేక పూజలో

- శ్రీశ్రీశ్రీ కరక చెట్టు పోలమాంబ అమ్మవారిని ద ర్శించుకున్న
- సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పద్మజ దంప తులు





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 15 :** శ్రీ శ్రీ శ్రీ కరక చెట్టు పోలమాంబ అమ్మవారిని జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు,దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివా స్ ,పద్మజ దంపతులు దర్శించుకున్నారు. అమ్మ వారి గర్భాలయంలో ఆలయ అర్చకులు పసు పు, కుంకుమతో ఎమ్మెల్యే దంపతులతో ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో గాయత్రి అమ్మవారి చిత్ర పటాన్ని ,ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రజ లందరూ అమ్మవారి దయతో ఎటువంటి విపత్తులు, చెడు సంఘటనలు జరగకుండా, ప్రజలు సుఖసంతో షాలతో ఉండాలని అన్నారు. భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పట్ల స్థా నిక ఎమ్మెల్యే రామకృష్ణ బాబు కి ఆలయ ఈవో మరియు సిబ్బందిని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది,అర్చకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 77 రద్దు చేయాలి.

- ఏ.ఐ.ఎస్.ఎఫ్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతుల కరపత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు
- ఆంధ్ర యూనివర్సిటీ కమిటీ ఏ.యూ రిజిస్టర్ ఈ.ఎన్ ధనుంజయరావు
- ఉమ్మడి పీజీ సెట్ ను తక్షణమే రద్దు చేయాలి.



**ఏ.యు.పెన్ పవర్, ఏప్రిల్ 15 :**ప్రైవేట్ పిజి విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలి. ఆలిండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ విశాఖ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు మాట్లాడుతూ దేశం లో జరుగుతున్న విద్యా వ్యతిరేక విధానాలు మరియు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదు ర్కొంటున్న సమస్యలపై ఏప్రిల్ 26,27,28 తేదీలలోమూడు రోజుల పాటు కడప జిల్లాలో నిర్వహిస్తున్న విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తద్వారా భవిష్యత్తులో విద్యా ర్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంచి అవగాహన పెంపొందించుకొని ప్రభుత్వాలు సమస్యలు పరిష్కారం చేయడానికి వివిధ రూపాలలో శాంతియుత ఆందోళన కార్యక్ర మాలు చేయడానికి అవకాశం ఉంటుంద న్నారు.అలాగే రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉమ్మడి పీజీ సెట్ ను రద్దు చేయాలని అలాగే ఇచ్చిన మాట ప్రకారం ప్రైవేట్ పీజీ విద్యార్థుల కు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు. యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టి విద్యార్థు లకు చదువు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అలాగే పెండింగ్లో ఉన్న ఫీజ్ రియం బర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థు లను ఆయా కళాశాలలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణమే ఫీజు రీయింబర్సు మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ అధ్య క్షుడు నెహేమియ ,కార్యదర్శి జెట్టి. అభిషేక్, ఉపాధ్యక్షుడు పవన్ కళ్యాణ్, పాల్గొన్నారు.

## గుమ్మరేవుల బస్సుకు త్రుటిలో తప్పిన ప్రమాదం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 15:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం గుమ్మిరేవుల పంచాయతీ మాదిమల్లు బ్రిడ్జిలో గుమ్మిరేవుల బస్సు కు త్రుటిలో ప్రమాదం తప్పింది.ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో గుమ్మరేవుల పంచాయతీలో మాదిమల్లు గ్రామంలో మంగళవారం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం విపరీతంగా కురవడం జరిగింది. దీంతో రోడ్డు బురదమయంగా తయారై బస్సు చక్రాలు బురదలో కూరుకుపోయాయి. బస్సు ఒక వైపునకు ఒరిగిపోయింది. బస్సు పడిపోతుందోమో అన్న భయం ప్రయాణికులకు కలిగింది. జెసిబిని తెప్పించి బస్సును బురద నుండి బయటకు తరలించారు.గత సంవత్సరం కురిసిన వర్షాలకు మాదిమల్లు బ్రిడ్జి కొట్టుకుపోయింది. తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నారు.ఈ రహదారి మరమ్మత్తులు చేపట్టి , బ్రిడ్జి నిర్మించాలని శాశ్వత పరిష్కారం చూపించాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## గోవాడ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం





**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 15:** ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ పుష్ప దేవి ఆదేశాల మేరకు చోడవరం మండలం గోవాడ అంగన్వాడి కేంద్రంలో సెక్టార్ సూపర్వైజర్ అనిత, పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు 15 రోజులు పాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ అనిత మాట్లాడుతూ బిడ్డ పుట్టి రెండు సంవత్సరాలు ఉంటే వెయ్యి రోజులు పాటు పిల్లలకు మంచి పౌష్టికాహారం సౌరక్షణ పట్ల గర్భిణీలు బాధితులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు గర్భిణీలు పాలిచ్చే తల్లులకు పోషకాహార లోపాలు తగ్గించడానికి ఆరోగ్యం మెరుగుపరచడానికి ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమం జీవితంలో దిష్టి సారించి 15 రోజులు నిర్వహించే ఏప్రిల్ 8 నుంచి 22 వరకు ఈ కార్యక్రమంలో నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో చెక్క సూపర్వైజర్లు అనిత శ్రీదేవి సంబంధిత సెక్టార్ అంగన్వాడి వర్కర్స్ గర్భిణీలు బాలింతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బీసీ హాస్టళ్లలో విద్యార్థులు సమస్యలు

పరిష్కరించాలంటూ కలెక్టర్కు వినతిపత్రం ..



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 15 :**జాతీయ బీసీసంక్షేమ సంఘం జాతీయ అధ్య క్షులు ఆర్. కృష్ణయ్య ఆదేశా ల మేరకు విశాఖ జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టళ్లను బీసీ సంక్షేమ సంఘం సభ్యుల సందర్శించారు. ఈ సందర్భం గా హాస్టళ్లలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందు లు వార్డెన్లు ఉన్నత అధికారుల పర్యవేక్షణ, ని ర్వహణ లోపాల గురించి విశాఖజిల్లా కలెక్టర్ను కలసి వినతిపత్రం అందించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. సమస్యల పరి ష్కారా నికి తగిన చర్యలు తీసుకుంటానని కలె క్టర్ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణాల పరిపూర్ణాచారీ, వెలమాటి సురేష్ చంద్ర, అన్నెం రెడ్డి రామసతీష్,మాడెం రామక్రిష్ణ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీపీ, వైసిపి మండల అధ్యక్షులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 15:** పాడేరు మాజీ శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని గూడెం కొత్త వీధి మండల ఎంపీపీ బోయిన కుమారి నూతనంగా నియమితులైన వైసిపి మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ తో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యురాలు భాగ్యలక్ష్మి కి వారు దుస్సాల్వ కప్పి సన్మానించారు. అనంతరం భాగ్యలక్ష్మి నూతనంగా వైసిపి మండల అధ్యక్షునిగా నియమితులైన గిరిబాబుకు సాలువా కప్పి సన్మానించి ఆశీర్వదించారు. మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కంకిపాటి వీరేంద్ర ప్రసాద్, బొబ్బిలి లక్ష్మి, దేశగిరి నాగులమ్మ, ఎంపీటీసీలు ఎం. సత్యనారాయణ, రాజులమ్మ, కాసులమ్మ, ఉపసర్పంచ్ రాంబాబు, నాయకులు చంటి బాబు, లక్ష్మణ్, బోయిన వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కాఫీ కార్మికులు ఉద్యమానికి సిద్ధం

- ఏపీ ఎఫ్ డి సి యాజమాన్యంపై మండిపాటు
- బోనంగి చిన్నయ్య పడాల్



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 15:-** ఐక్యంగా ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు ప్రకటించిన కాఫీ కార్మికులు, సిఐటియు నాయకులు మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన జిల్లాస్థాయి విస్తృత సమావేశంలో తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ గత నవంబర్ 4న చింతపల్లి ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో 10 డిమాండ్లపై చర్చలు జరిపినప్పటికీ, ఐదు నెలలు గడిచినా ఒక్క డిమాండ్ కూడా అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కింద స్థాయి ఫీల్డ్ ఉద్యోగులకు నెలకు 1500 రూపాయల జీతం పెంపు తప్పితే, మిగతా హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. క్షేత్రస్థాయి సిబ్బంది లేకుండా సంస్థ రక్షణ ఎలాసాధ్యమవుతుందన్నారు. ఏపీ ఎఫ్ డి సి యాజమాన్యం 'జీతాలు ఇచ్చేంత వరకే బాధ్యత' అన్నట్టుగా వ్యవహరిస్తోందని, కార్మికుల హక్కులను నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు.

వారాంతపు పేమెంట్లు ఇవ్వాలని హామీ ఇచ్చి మరచిపోయారని, నెలంతా పనిచేసిన కూలీలు తమ జీతాలకోసంఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల క్వార్టర్లమరమ్మతుల గురించి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడాన్ని విమర్శించారు. 75 ఎకరాలకు కేవలం ఒక్క ఏపీసీ ఎలా సరిపోతాడని ప్రశ్నించారు. తోటలలో పని చేస్తున్న వాచ్‌మెన్‌లు ఆరు నెలలుగా జీతాలు లేకఅల్లాడుతున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో, రేపు అన్ని డివిజన్లలో మేనేజర్లకు వినతి పత్రాలు అందజేసి హామీల అమలుకు కోరనున్నట్లు తెలిపారు. అప్పటికీ స్పందన లేకపోతే, భవిష్యత్తులో తీవ్రమైన కార్యచరణ చేపడతామని హెచ్చరించారు. ఏపీ ఎఫ్ డి సి మొండివైఖరినిమార్చుకునేంత వరకు పోరాటం ఆగదన్నారు.

ఈ సమావేశంలో కాఫీ కార్మిక సంఘంజిల్లామాజీఅధ్యక్షురాలు కనకవల్లి, ఫీల్డ్ కిందస్థాయి ఉద్యోగులుమోరిగిరి,వెంకటేష్, కాంతారావు, రాజారావు, నాగేష్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## బొంద్రుగూడలో నిర్మితమైన పాఠశాల భవనాన్ని నిధులు కేటాయిస్తాం - కలెక్టర్





- సొంత నిధులతో పాఠశాల భవన నిర్మాణాన్ని చేపట్టిన ఉపాధ్యాయుడు సురేష్ ను అభినందించిన కలెక్టర్.
- డిసెంబర్ నెలలో పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించిన మండల ఎంపీడీవో, ఎంఈఓ.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 15.**మండలంలో గల జోలపుట్టు పంచాయితీ బొంద్రుగూడా గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సురేష్ తన సొంత నిధులతో చేపట్టిన పాఠశాల భవనాన్ని నిధులు కేటాయిస్తామని అల్లూరి జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. పాఠశాల విద్యార్థుల విద్యా బోధన దృష్ట్యా ఆ పాఠశాల ఉపాధ్యాయుడు సురేష్ సొంత నిధులు 4 లక్షల 80 వేలు కేటాయించి గత సంవత్సరము పాఠశాల భవన నిర్మాణం చేపట్టి, డిసెంబర్ నెలలో మండల అభివృద్ధి అధికారి, మండల విద్యాశాఖ అధికారి చేతులమీదుగా ప్రారంభించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం పాఠశాల విద్య కమిటీ చైర్మన్, వార్డు మెంబర్ ప్రధాని శుక్ర, వైసిపి నేత బజ్జంగి భగత్ రామ్, గ్రామ పెద్ద జల్ల మొంగు తో కలిసి అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లారు. ఈ విషయమై స్పందించిన కలెక్టర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, బొంద్రుగూడ లో నూతనంగా నిర్మించిన తరగతి గది, ఇతర అభివృద్ధి పనులకు ఉపాధ్యాయుడు కేటాయించిన నిధులను ప్రభుత్వం నుంచి వచ్చే నెల మొదటి విడతలో బడ్జెట్ ను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుడు సురేష్ విద్యాభివృద్ధికి తీసుకున్న నిర్ణయాల పట్ల, మంచి పని చేశారని జిల్లా కలెక్టర్ సురేష్ ను అభినందించారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు ఉపాధ్యాయుడు సురేష్ తీసుకుంటున్న చొరవ అద్భుతమని, భవన నిర్మాణానికి సొంత నిధులు వెచ్చించడం గొప్ప విషయమని, ఇటువంటి ఉపాధ్యాయుడు తమకు దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దామోదరం, వార్డ్ మెంబర్ శుక్ర, వైసిపి నేత భగత్రాం, మొంగు తెలిపారు. పాఠశాల భవన నిర్మాణ నిధులు కేటాయింపుకు అంగీకరించిన జిల్లా కలెక్టర్ కు ఉపాధ్యాయుడు సురేష్, విద్య కమిటీ చైర్మన్, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## జనసైనికుడు అంజలి దొరకు నివాళులు అర్పించిన జనసేన పార్టీ ఇంచార్జి చిరంజీవి.

**హుకుంపేట పెన్ పవర్ ఏప్రిల్ 15.**అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం రాప పంచాయతీ దంపుల పడప గ్రామంలో గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో దుర్మారణం చెందిన అంజలి దొర.కుటుంబాన్ని స్థానిక మండల అధ్యక్షులు బలిజ కోటేశ్వరరావు పడాల్ అధ్యక్షతన ఈరోజు అంజలి దొర చిత్ర పటానికి పూలమాలలు వేసి. నివాళులు. అర్పించారు. అలాగే కుటుంబానికి. అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు . కార్యక్రమంలో శోభ రాంబాబు దొర,డుంబేరి చిరంజీవి, నాగరాజు బూడిద, శోభన్ దుడ్డు,శోభా అర్జున్, శరభ ప్రసాద్, కామేశ్వరరాజు,నరసింగరావు, జన్ని లింగన్న తదితరులు.



పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పంచికర్లను కలిసిన బెహరా భాస్కరరావు





**పెందుర్తి, పెన్ పవర్, ఏప్రిల్ 15 :** వైఎస్ఆర్సిపి కి రాజీనామా చేసిన బెహరా భాస్కరరావు, పెందుర్తి జనసేన పార్టీ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజకీయ, నియోజకవర్గం అభివృద్ధి పనులపై ఇరువురు సంభాషించారు. బెహరా నిర్ణయాన్ని పంచకర్ల స్వాగతించారు. ఈ సందర్భంగా బెహరాను పంచకర్ల రమేష్ బాబు దుస్సాలువతో సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో గునిశెట్టి శ్రీనివాసరావు, గేదెల మురలీకృష్ణ, పొట్నూరి శంకర్రావు, గొంతిన నాగరాజు దేరెడ్ల సత్యనారాయణ రెడ్డి, కంపర కోటేశ్వరరావు, గళ్ళ శ్రీనివాసరావు, గొంతెన శ్రీనివాసరావు, బెహరా సత్యనారాయణ, అట్టా శంకర్, మనోహర్, సురేష్, షేక్ వల్లి, ప్రకాష్, గొడ్డు నాగరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## 11 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై గ్రామ సభలు




**పద్మనాభం, పెన్ పవర్ ఏప్రిల్ 15 :**మండలంలోని 11 గ్రామపంచాయతీ ప్రకృతి వ్యవసాయంపై గ్రామ సభలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని ప్రకృతి వ్యవసాయ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు తీసుకుంటున్నారు దీనిలో భాగంగా ఇప్పటివర కు ఆరు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించిన ట్లు ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది అప్పల నాయుడు తెలిపారు. ఇంకా నాలుగు గ్రామపం చాయతీల గ్రామ సభలు నర్వహించాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ రాబడి ఆరోగ్యవంతమైన పల సాయం లభిస్తుంది అన్నారు దీనివల్ల మార్కెట్లో కూడా ప్రత్యేకత ఉందన్నారు ఈ పంటలు పండించడా నికి రైతులు ముందుకు రావాలని మద్ది మంగళ వారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అన్నారు.వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపి ణీ చేశారు.

## పాడేరు ఎం ఎల్ ఏ కి సమస్యలపై వినతి పత్రం

చింతపల్లి జికే వీధి నాయకులు





**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 15:-**పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులుమత్స్యరాస విశ్వేశ్వర రాజు ని చింతపల్లి మండల జడ్పీటీసీ పోతురాజు బాలయ్య ,జి.కె వీధి మండలం ఎంపీపీ బోయిన కుమారి, మండల పార్టీ అధ్యక్షులు, మరియు సర్పంచులు ఎంపీటీసీలు పలువురు నాయకులు ఎమ్మెల్యే గారికి కలిసి మండలంలో ఉన్న పలు సమస్యలు గురించి చర్చించి వినతి పత్రం అందించారుఈ కార్యక్రమంలో గూడెం మండలం వైస్ ఎంపీపీ లోతదేముడు దేవరపల్లి ఎంపీటీసీ పోతురాజు కృష్ణమూర్తి, లక్కవరపుపేట ఎంపీటీసీ ముట్టడం సత్యనారాయణ, రింతాడ ఎంపిటిసి ఈశ్వరమ్మ ,గుడెం ఎంపిటిసి రాజులమ్మ, లక్కవరపు పేట సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్, సంకడ సర్పంచ్ దేశగిరి నాగులమ్మ, రింతాడ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మమ్మ, మాజీ జెడ్పిటిసి మచ్చల మత్స్యరాజు సీనియర్ నాయకులు కంకిపాటి రామారావు పాడేరు నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు కంకిపాటి రామారావు, నియోజకవర్గ యువజన అధ్యక్షులు లమ్మసింగి రమేష్,నాయకులు కంకపాటి నారాయణ శ్రీరాములు మావురు రామారావు తదితరులు పాల్గొన్నారు

## క్లస్టర్ మ్యాపింగ్ తో గిరిజన ప్రజలకు సమస్యలు

- పాత పద్ధతిలోనే గ్రామ సచివాలయాలు యధావిధిగా ప్రజలకు అందుబాటులకు ఉంచాలి.
- మండల వైసీపీ నేతలు జి అర్జున్, ఎన్ సురేష్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 15.** మండలంలో గ్రామ సచివాలయాలు యధావిధిగా కూటమి ప్రభుత్వం కొనసాగించాలని కోరుతూ మండల ఇన్చార్జి అభివృద్ధి అధికారి సత్యనారాయణమూర్తికు మండల వైసీపీ నేతలు జి అర్జున్, ఎన్ సురేస్ లు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలో గల జర్రేల, కర్రిముఖీపుట్టు రెండు పంచాయతీలలో 34 గ్రామాలకు సుమారు 6135 మంది జనాభా కలిగి నివసిస్తున్నారనీ, గత వైసిపి ప్రభుత్వ హయాంలో రెండు పంచాయతీలకు ఒక సచివాలయం ఏర్పాటు చేసి సజావుగా ప్రజలకు ప్రభుత్వా సేవలు అందుబాటులో ఉండేదన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జనాభా ప్రతిపాదిన గ్రామ సచివాలయాలు విడదీసేందుకు చర్యలు చేపడుతుందన్నారు. క్లస్టర్ మ్యాపింగ్ తో ప్రజలు చాలా సమస్యలు ఎదుర్కోక తప్పదని వారు అవేదన వ్యక్తం చేశారు. జర్రేల, కర్రిముఖిపుట్టు, బాబుసాల, మూడు పంచాయతీలకు ఒక్క దగ్గర గ్రామ సచివాలయం పెట్టడం వలన ప్రజలకు సేవలు అందుబాటులో ఉండదని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడం గ్రామ సచివాలయ సిబ్బందికి చాలా కష్టమని, ఈ ఉమ్మడి పంచాయితీలు కూడా ఒకదాని ఒకటి దూరం సుమారు 27 కిలోమీటర్లు పైన ఉందన్నారు. ఏజెన్సీ కొండ ప్రాంతంలో రహదారి లేని ప్రజలకు ఇబ్బంది చేసే పరిస్థితి దీని ద్వారా కలుగు తుందన్నారు. ముంచంగిపుట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశామని వారు తెలిపారు. మూడు పంచాయతీలో కలపకుండా గతంలో ఎలా ఉండేదో అదే విధంగా కొనసాగించాలని కోరారు. వినతి పత్రం అందుకున్న ఇన్చార్జి ఎంపిడిఓ సత్యనారాయణమూర్తి స్పందిస్తూ.. జిల్లా అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి క్లస్టర్ మ్యాపింగ్ సమస్య పరిష్కారానికి రిస్తారనికి కృషి చేస్తానని హామీ ఇచ్చారనీ తెలిపారు.

## కులాలు మతాలు మధ్య చిచ్చు పెడుతున్న కూటమి ప్రభుత్వం

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిజన విభాగం



- జల్లి సుధాకర్

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 15:** పరిపాలన పక్కనపెట్టి కులాలకు మతాలకు వర్గాలకు విభేదాలను సృష్టిస్తూ ఈ కూటమి ప్రభుత్వ నడుస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (గిరిజన విభాగం) జల్లి సుధాకర్ తీవ్రంగా విమర్శించారు ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ 10 నెలల పాలన ప్రజలకు ఏమాత్రం చేయలేదని ప్రజలు తీవ్ర నిరాశ చూపిస్తున్నారని సూపర్ సిక్స్ పథకాలుపక్కన పెట్టి మతాలు కులాలు వర్గ విభేదాలు మీద దృష్టి పెట్టి రాష్ట్రాన్ని రావణ కష్టంలో తయారు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు మా ప్రభుత్వ హయంలో 2,56000 పైచిలుక శాశ్వత ఉద్యోగాలు కల్పించామని అలాగే వాలంటరీల రూపంలో 2,40,000 మద్యం షాపుల్లో లక్ష 20000 వివిధ శాఖల్లో రెండు లక్షలు ఇలా అనేక ఉద్యోగ ఉపాధి మార్గాలు చూపిస్తే. ఈ ప్రభుత్వం వచ్చి ఒక్క ఉద్యోగం కూడా తీయలేదని ఆయన ఎద్దేవా చేశారు ఇచ్చిన ఉద్యోగాలు కూడా ఈ ప్రభుత్వం తీసివేసిందని సచివాలయ ఉద్యోగులకు సరైన మార్గదర్శకాలు ఇవ్వకుండా వారిని ఇబ్బంది పెడుతుందని అలాగే ఏఎన్ఎంపోస్టులని ఆశ చూపించి తీయలేదని అలాగే అంగనవాడి ఆశ కార్యకర్తలు కు. డిమాండ్లకు సరైన సమాధానం కూడా చెప్పలేదని ఇవన్నీ పక్కనపెట్టి సెన్సిటివ్ విషయంలోకి వెళుతూ ప్రజల దృష్టి మార్చేలాగా ఈ కూటమి ప్రభుత్వం గారడీలు చేస్తుందని ఆయన అన్నారు మా వైసీపీ ప్రభుత్వ హయాంలో సాంక్షన్ చేసిన రోడ్ల కూడా విలేజ్ శాంక్షన్ చేసినట్లుగా అబద్ధపు మాటలాడుతున్నారని ప్రజలు గమనించాలని ఆయన కోరారు మా ప్రభుత్వ హయాంలో జగన్ గారు కరోనా కష్టకాలం ఉన్నప్పటికీ ప్రజలందరికీ వారి వారి అవసరాలను తీర్చాలని ఇచ్చిన సంక్షేమ పథకాలు కూడా ఎక్కడ ఆపలేదని ఆయన గుర్తు చేశారు జగన్ గారు సంవత్సరానికి 50వేల కోట్లు అప్పు చేసేవారని ఈ ప్రభుత్వం వచ్చి 9 నెలల కాలంలోనే 97,000 కోట్లు అప్పు చేశారని ఆ డబ్బులు కూడా దేనికి పెట్టారు ఇప్పటికీ అర్థం కావట్లేదని ఇదంతా ప్రజలు గమనించాలని ఆయన వివరించారు జగన్ గారు ఎంత అప్పు చేసిన ప్రజా రంజికపాలనే జరిగిందని ఆయన జగన్ గారిని కొనియాడారు ఇప్పటికైనా ప్రజా పరిపాలన పై ఈ కుటుంబ ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆయన కోరారు

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించిన ఎమ్మెల్యే గణబాబు







**గోపాలపట్నం, పెన్ పవర్, ఏప్రిల్ 15 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో బాలికల జూనియర్ కళాశాల, జడ్పీహెచ్ స్కూల్ గోపాలపట్నం మరియు మల్కాపురం జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విశాఖ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అభినందించి, సత్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో వున్న ప్రభుత్వ కళాశాలలు అభివృద్ధి కి కృషి చేస్తున్నారని, ప్రభుత్వ స్కూల్, కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. అలాగే మన ప్రాంతంలో కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఇంటర్ పరీక్ష ఉత్తమ ఫలితాలు సాధించరని, ప్రతిభ కనబరిచిన ప్రతి ఒక్క విద్యార్థికి అభినందనలు తెలియచేస్తూ..ఒక్కరూ ప్రభుత్వ స్కూళ్లు, జూనియర్ కళాశాలలు ప్రమోట్ చెయ్యాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు టి.మౌనిక, ఎస్.తేజస్వి, ఎన్.ఆకర్షిక, కె.సాయి లక్మి, ఏ.వినయ్, ఎం.నీరజ్, బి.లహరి, కె.జ్యోత్స్న మరియు కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గున్నారు.

## పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా







**విశాఖపట్నం, పెన్ పవర్, ఏప్రిల్ 15 :** అనకాపల్లి జిల్లా, విశాఖపట్నం, కైలాసగిరి ఆర్మ్ రిజర్వ్ పోలీస్ మైదానంలో వెలసిన పవిత్ర పోలమాంబ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న సందర్భంగా, పూజారులు పూర్ణకుంభంతో ఎస్పీని ఘనంగా స్వాగతం పలికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఎస్పీ అమ్మవారిని దర్శించి, ఆశీర్వాదాలు పొందారు. ఈ పూజా కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, మన్మధరావు, రమణమూర్తి, ఎస్సైలు ఆదినారాయణ, భవానీ ప్రసాద్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం, ఎస్పీ ఆలయ పరిసరాలను పరిశీలించి, అభివృద్ధికి అవసరమైన అంశాలపై ఏఆర్ డీఎస్పీకి సూచనలు చేశారు. పోలీసు విభాగం తరఫున ప్రజల రక్షణ, శాంతి భద్రతల కోసం అధిక నిబద్ధతతో పనిచేయాల్సిన అవసరాన్ని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

# కష్టపడ్డ వారికే మొదటి ప్రాధాన్యం.



టీడీపీ పార్టీ సంస్థాగత కమిటీల ఏర్పాటు సమావేశంలో దొన్నుదొర.

**అరకులోయ పెన్ పవర్ 15:** గ్రూపుల రాజకీయాలకు,వర్గారజకీయలకు ప్రోత్సహించవద్దని, కష్టపడ్డ వారికే కూటమి ప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని.

పార్టీ నిర్మాణంలో కీలక భూమిక పోషించిన వారికే భవిష్యత్తులో అవకాశాలు ఉంటాయని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, సియ్యారి దొన్నుదొర మంగళవారం పేర్కొన్నారు. అరకులోయ టిటిడి కళ్యాణ మండపంలో టిడిపి పార్టీ సంస్థాగత కమిటీల ఏర్పాటుపై దొన్నుదొర అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. అరకు నియోజకవర్గ పరిధిలోని అనంతగిరి, అరకు, డుంబ్రిగూడ, హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరూ అయ్యారు. దొన్ను దొర మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలో కీలకంగా వ్యవహరించకుండా పదవులను ఆశించొద్దని సూచించారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసమో వర్గాలుగా ఏర్పడడం కోసమో పార్టీని ఉపయోగించుకోవద్దని సూచించారు. పార్టీ నిర్మాణం కోసం ఏ కార్యకర్త పని చేస్తున్నారో ఎవరు పని చేయ లేదో అధిష్టానానికి కచ్చితంగా తెలుస్తుందన్నారు. ఎన్టీ రామారావు ఆశయాలు సాధన దిశగా తెలుగుదేశం పార్టీ నిర్మాణం జరగాలని పిలుపునిచ్చారు. విజన్ ఉన్న ముఖ్యమంత్రి యువతను ప్రోత్సహిస్తున్న లోకేష్ ఆలోచనకు తగ్గట్టుగా ప్రతి ఒక్కరూ ముందుకు నడవాల్సి ఉందని సూచించారు. గ్రూపులు, వర్గాలను ప్రోత్సహించొద్దని అధిష్టానం ఆదేశాల అనుగుణంగానే పనిచేయాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. పార్టీ నిబంధనలకు అనుగుణంగా పనిచేసినప్పుడే పార్టీలో భవిష్యత్తు ఉంటుందని మరిచిపోవద్దు అన్నారు. పార్టీ కోసం పని చేయాలి తప్ప వ్యక్తులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం వ్యవస్థ నిర్మాణంలో కీలకం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అరకు మండల అధ్యక్షులు శెట్టి బాబురావు. డుంబ్రిగుడ మండల అధ్యక్షులు తుడుం సుబ్బారావు. ముంచంగిపుట్టు మండల అధ్యక్షులు కిల్లో బలరాం. మాజీ ఎంపీపీ కొండయ్య. సన్యాసమ్మ. బోరి బోరి లక్ష్మి, గంగ. సుబ్బారావు., సీత రామ్, పాడి బాలన్న. లక్ష్మణ్ గారు, చిన్ని గారు, పాడి చందు గారు, ఓంభి ఆనంద్. తడబరికి గెన్ను. శ్రీనివాసరావు. మహాదేవ్. ఆరు మండలాలు టీడీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డా. ఈ. హరిణికి గురు బ్రహ్మ, ఆణిముత్యం- పురస్కారాలు

**విశాఖ పెన్ పవర్ ఏప్రిల్ 15:** సెయింట్ జోసెఫ్ కాలేజ్ ఫర్ ఉమెన్ లో జువాలాజీ విభాగాధ్యక్షురాలిగా సేవలందిస్తున్న డా. ఈ. హరిణి ని డాబాగార్డెన్స్, విశాఖపట్నంలోని ప్రెస్ క్లబ్ వేదికగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమం మదర్ థెరిసా ఫౌండేషన్, ప్రతిభ కల్చరల్ స్పోర్ట్స్ అండ్ సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్, గ్లోబల్ ఫౌండేషన్ ఆర్గనైజేషన్ మరియు ప్రోత్సాహ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కె. కృష్ణమూర్తి గారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది.

డా. హరిణి బోధన మరియు సామాజిక సేవల రంగాలలో చేసిన అద్భుతమైన సేవలకు గుర్తింపుగా, గురు బ్రహ్మ ఉగాది పురస్కారం – 2025 అవార్డుతో సత్కరించారు. ఆమె విద్యార్థుల భవిష్యత్తు కోసం చేసిన కృషి, మరియు సామాజిక సంక్షేమం పట్ల చూపిన నిబద్ధతను పలువురు ప్రముఖులు, మీడియా ప్రతినిధులు ప్రశంసించారు.




ఇంతటితో ఆగకుండా, విశాఖపట్నంలోని "ప్రతిభ" సామాజిక, క్రీడా స్వచ్ఛంద సేవా సంస్థ వారు నిర్వహించిన "ఆణిముత్యం – ఉగాది జీవిత సాఫల్య పురస్కారం"తో కూడా డా. ఈ. హరిణి సత్కరించారు. ఈ పురస్కారం ఆమె విద్య, సామాజిక సేవ రంగాలలో నిరంతర కృషికి గుర్తింపుగా ఇవ్వబడింది.

ఈ రెండు అవార్డులు డా. హరిణి సమర్పితభావం, నిబద్ధత, మరియు విశిష్టమైన సేవలకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచాయి.

## మొదటి విడత పిచికారిలో మలేరియా,డెంగ్యూ నివారణకు చర్యలు..

**అరకు శాసనసభ్యుడు మత్స్యలింగం..**

**అరకులో పెన్ పవర్ 15:** మొదటి విడత దోమల మందు పిచికారి ప్రారంభించిన అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మలేరియా, డెంగ్యూ నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు, అరకులొయ మండలం,మాడగడ పిహెచ్సి పరిధిలో రవ్వలగూడ గ్రామంలో మలేరియా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా దోమల మందు పిచికారి మొదటి విడత పిచికారి ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తుండడంతో నీటి నిల్వ ఎక్కువ ఉండటం వల్ల దోమల తాకిడి ఎక్కువవుతుందని,దాని దృష్ట్యా గిరిజన ప్రజలు మలేరియా,డెంగ్యూ వంటి వ్యాధులు బారిన పడుతున్నారని,వాటి నివారణకు ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామాల్లో దోమల మందు పిచికారి జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి ప్రజలకు డెంగ్యూ,మలేరియా విష జ్వరాల గురించి అవగాహన జాగ్రత్తలు సూచించి పరిసరాలు,వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమిడి అశోక్. పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కమల. పరశురామ్. విజయ్ కుమార్.డి.ఎమ్.ఓ తులసి రాజ్ .ఏ.ఎమ్.ఓ సత్యం.కన్సల్టెంట్ శ్రీను.హెచ్.ఈ.ఎం భద్రం,ఎస్.యు. ఓ కుమారి. ,పిహెచ్సి హెచ్.వి ముత్యాలమ్మ ,ఎం.టి.ఎస్ సుజాత,ఏ.ఎన్.ఎం తుల,హెల్త్ అసిస్టెంట్ చిన్న,బూర్జ కామేష్. ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స్విమ్మింగ్ పూల్ పనులు ప్రారంభించండి

# అధికారులకు ఎమ్మెల్యే బొలిశెట్టి ఆదేశం

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 15:** నిధుల లేమితో నిర్మాణ పనులు ఆగిపోయిన స్విమ్మింగ్ పూల్ పనులను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం 32 వ వార్డు లో నిర్మాణ దశలో ఉన్న స్విమ్మింగ్ పూల్ ను ప్రజోపయోగార్థం తిరిగి పనులు ప్రారంభించడానికి తగిన చర్యలు సత్వరమే తీసుకోవాలని ఆదేశించారు.

దీనిలో భాగంగా పాడైపోయిన నీటిని బయటకు తోడించాలని, జంగిల్ క్లియరెన్స్ చేయించాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. పల్లంగా ఉన్న నేలను మెరక చేయించడం, చుట్టుపక్కల బాగు చేయించడం, సత్వరమే చేపట్టవలసిందిగా ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పవన్ కుమార్, జనసేన పార్టీ తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, పెంటపాడు మండల పార్టీ అధ్యక్షులు పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరావు, నమ్మి శివ, కేశవభట్ల విజయ్, కాళ్ళ గోపికృష్ణ,



పైబోయిన వెంకటరామయ్య, మద్దాల మణికుమార్, నలగంచు రాంబాబు, బైనపాలెపు ముఖేష్,గట్టిం నాని, కాజులూరి మల్లేశ్వర రావు, తాడేపల్లిగూడెం పట్టణ మండల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ




**జీలుగుమిల్లి ,పెన్ పవర్ ,ఏప్రిల్ 15:** ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో తోటి వారికి తమ వంతు సహాయం చేయాలని ఏలూరు జిల్లా సిపిఎం కార్యదర్శి ఎ రవి అన్నారు .మంగళవారం వంక వారి గూడెం గ్రామంలో వృద్ధులకు వితంతువులకు సిపిఎం ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ చంద్రాల శ్రీరాములు ఆర్థిక సహాయంతో దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. పెదవాగు ప్రాజెక్టు కట్ట తెగిన సమయంలో ప్రజలను ఆదుకోవడంలో సిపిఎం ముందుందని గుర్తు చేశారు. కనుక ప్రతి ఒక్కరు సేవ భావం కలిగి ఉండాలని అన్నారు. సుమారు 200 మందికి దుప్పట్లు పంపిణీ చేసి భోజనం ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, జిల్లా కమిటీ సభ్యులు గుడెల్లి వెంకటరావు, మండల కమిటీ సభ్యులు సిరిబత్తుల సీతారామయ్య, చిట్టి బొమ్మ కొండలరావు, కారం నాగ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బ్రాహ్మణ సేవ సంఘం సమైక్య రాష్ట్ర కార్యదర్శిగా భాగవతుల వెంకటరమణమూర్తి

రాష్ట్ర సంఘ పెద్దల ఎదుట ప్రమాణ స్వీకారం



**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 15:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య రాష్ట్ర కార్యదర్శిగా ప్రమాణస్వీకారం చేసిన భాగవతుల వెంకట రమణ మూర్తి, మంగళ వారం ఏలూరులో జరిగిన రాష్ట్ర బ్రాహ్మణ సంఘం సమావేశంలో సంఘ పెద్దలు నిర్ణయంతో పెద్దలు ఎదుట ప్రమాణస్వీకారం చేశారు. ప్రస్తుతం ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి, ఆలయంలో కార్య నిర్వహణ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు.

## అంగన్వాడి ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

**పెనుమంట్ర,పెన్ పవర్,ఏప్రియల్-15:**పెనుమంట్ర ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పలు అంగన్వాడి ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం కోరుతున్నట్లు పెనుమంట్ర ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి అంగర కృష్ణకుమారి మంగళవారం తెలిపారు. ఖాళీగా ఉన్న అంగన్వాడి కేంద్రాల ఉద్యోగాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. మల్లిపూడి ఓపెన్, పెనుమంట్ర 7 బి సి డి, వివి పాలెం ఎస్సీ, వెలగలేరు 2 ఓపెన్, పెనుగొండ 13 బిసి బి, మల్లపు దిబ్బ ఎస్సీ, సిద్ధాంతం 6 ఎస్సి, పద్మనాభుని చెరువు ఆచంట బిసి బి, నీరుల్లి పాలెం వల్లూరు ఎస్సీ, మర్రి మూలలంక బి సి ఎ, కలవు. పూరించిన దరఖాస్తులు ఈనెల 22వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు పెనుమంట్ర ఐసిడిఎస్ కార్యాలయానికి అందించాలి. మరిన్ని వివరాలకు ఆసక్తిగల అభ్యర్థులు ప్రాజెక్టు కార్యాలయాన్ని పని వేళల్లో సంప్రదించాలని తెలిపారు.

# భక్తులతో పులకించిన వాడపల్లి క్షేత్రం.

### అమ్మవారి వసంత మండపంలో అష్టోత్తర, నిత్య కళ్యాణం పూజలో భక్తులు

**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 15:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ చందన స్వరూపుడు వెంకటేశ్వర స్వామి అలివేల ,మంగ పద్మావతి ,సమేతంగా కొలువై యున్న స్వయంభు క్షేత్రానికి భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు తరలివచ్చి ఏడువారాల వెంకన్న స్వామిని దర్శించుకుంటున్నారు. మంగళవారం వేకువజామున స్వామి వారికి మేలుకొలుపు సేవ, అలంకరణోత్సవం సుప్రభాత సేవ ,అర్చక స్వాములు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి వసంత మండపంలో స్వామివారికి నిత్య కళ్యాణం అష్టోత్తరం పూజలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. విశాఖపట్నం గాజువాక కు చెందిన నూక వెంకట గణేశ్వరరావు, జ్యోతి గణేష్ కుమార్, నూక నాయుడు, నానాజీ, సత్తిబాబు, వారి కుటుంబ సభ్యులు స్వామి అన్న ప్రసాద భావన నిర్మాణానికి 50,117 రూ విరాళం అందించారు. వీరిని ఆలయ వేద పండితులు ఆశీర్వచనం అందించగా, ఆలయ ఉప కమిషనర్ ఎన్ ఎస్ చక్రధర్ రావు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.



## గాదరాడ, శ్రీకృష్ణ పట్నం గ్రామాల్లో కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు



**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రియల్ 16 :** రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలంలోని గాదరాడ రాజానగరం మండలంలోని శ్రీకృష్ణపట్నం గ్రామాల్లో కొత్తగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటుకానున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. గతంలో ఈ గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలంటూ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. ఎమ్మెల్యే కృషికి ఫలితంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మంజూరు కోసం డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ నుండి ప్రతిపాదనలు పంపాలంటూ తూర్పుగోదావరి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ ఆదేశించారు. ఈ మేరకు రిపోర్టును ప్రభుత్వానికి పంపించారు. త్వరలోనే కోరుకొండ మండలం గాదరాడ రాజనగరం మండలం శ్రీకృష్ణపట్నం గ్రామాల్లో కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేస్తారని అధికారులు తెలిపారు. నర్సాపురం గాదరాడ 1%డ%2, కనుపూరు సీతారామపురం కలవచర్ల తూర్పుగోదావరి తిరుమలయపాలెం సబ్ సెంటర్లు కొత్తగా ఏర్పాటు చేయబోయే గాదరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోకి, శ్రీకృష్ణపట్నం, రాథేయపాలెం, భూపాలపట్నం 1%డ%2, జి ఎర్రంపాలెం సంపత్ నగరం పాతతుంగపాడు, కొత్తతుంగపాడు, నామవరం కొండగుంటూరు ముక్కినాడ తోకాడ 1%డ%2 సబ్ సెంటర్లు శ్రీకృష్ణపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోకి రానున్నాయి.

## ఈనెల 20 నుండి శ్రీగంగాలమ్మవారి జాతర మహోత్సవాలు

**గోకవరం, పెన్ పవర్, ఏప్రియల్ 16 :** ఈనెల 20వ తేదీ నుండి రాజమహేంద్రవరం రోడ్డులో వేంచేసియున్న శ్రీగంగాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ తెలియజేసింది. 20 వ తేదీన గరగలు తీయడం, ప్రత్యేక పూజలు,21,22 తేదీలలో జాతర జరుపబడునని 23 వ తేదీన అన్నసమారాధన నిర్వహించబడునని ఆలయ కమిటీ తెలిపింది. జాతర మహోత్సవాలకు భక్తులందరు విచ్చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు నాగులకొండ శివరామకృష్ణ, ఏనుగ శ్రీనివాసరావు,చిటికల పాండు,సంగుల చక్రరావు, ఎలుగుబంటి చంటిబాబు కోరారు.



## శనేశ్వరస్వామి దర్శించుకున్న జస్టిస్ శ్రీ టి. మల్లికార్జున రావు



**కొత్తపేట, పెన్ పవర్,ఏప్రియల్15:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లికి హైకోర్టు జస్టిస్ శ్రీ టి. మల్లికార్జున రావు మంగళవారంకుటుంబ సమేతంగా విచ్చేసినారు. మందపల్లి లో వేంచేసియున్న శ్రీ శనీశ్వర స్వామిని(మందేశ్వరస్వామి) కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామి వారికి తైలాభిషేకము నిర్వహించినారు. వారికి ముందుగా అర్చకులు ఆలయ మర్యాదలతో వేదమంత్రాలతో స్వాగతం పలికి, వేద ఆశీర్వాదం అందించి స్వామి వారి శేష వస్త్రం, చిత్రపఠం, ప్రసాదములను అందజేసియున్నారు.

## ప్రజావసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం......డాక్టర్ సౌమ్య మైఖేల్

- గొడే హరీష్, బంగారు ప్రసాద్ లను అభినందించిన డాక్టర్ సౌమ్య మైఖేల్, మైరాల నాగేశ్వరరావు






**ప్రత్తిపాడు, పెన్ పవర్ ఏప్రిల్ 15 :** గొడే హరీష్ ,బంగారు ప్రసాద్ వంటి యువత సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం అభినందనీయమని ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ సౌమ్య మైఖేల్ అన్నారు. ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రానికి ప్రతి మంగళవారం వైద్యం నిమిత్తం వచ్చే గర్భిణీ స్త్రీలకు, రోగులకు దాహార్తిని తీర్చేందుకు వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి జిబిఆర్ రియల్ ఎస్టేట్ అధినేతలు గొడే హరీష్, బంగారు ప్రసాద్ ఆర్థిక సహాయం అందించారు. ఈ మజ్జిగ చలివేంద్రాన్ని డాక్టర్ సౌమ్య మైఖేల్ ప్రారంభించి మీడియాతో మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ఎండలు ఎక్కువగా ఉండడంతో ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు, రోగులు డీహైడ్రేషన్ కి గురి కాకుండా వివేకానంద సేవా సమితి చేస్తున్న సేవలను కొనియాడారు. మైరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి మంగళవారం ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా దాతలు సహకరిస్తే గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ మంగళవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి దాతలైన గొడే హరీష్, బంగారు ప్రసాద్ ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పోటు నాని, మద్దాల అంజి, బొల్లు మనోజ్ బాబు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి చెప్పుల దండ వేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి.....

- ముదునూరి మురళి కృష్ణంరాజు
- శంఖవరంలో జరిగిన సంఘటను తీవ్రంగా ఖండించిన మురళిరాజు



**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 15 :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండలు వేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని పత్తిపాడు వైఎస్ఆర్సిపి నాయకులు %డ%ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళీకృష్ణరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ ఘటన పై రాష్ట్ర ప్రభుత్వం జిల్లాస్థాయి పోలీస్ అధికారిని నియమించి దోషులు ఎంతటి వాళ్ళయినా కఠినంగా శిక్షించాలన్నారు.

## స్వాతంత్ర్య ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర - జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య:



**టి నరసాపురం, పెన్ పవర్, ఏప్రియల్ 15:** స్వాతంత్ర్య ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య తెలిపారు. టి నరసాపురంలో వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు)మండల సమావేశం వీరంకి వెంకట్రావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణ చైతన్య మాట్లాడుతూ సిపిఐ సమ సమాజ స్థాపన కోసం నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసిన ఘనత సిపిఐకే దక్కుతుందని అన్నారు. ఉపాధి హామీ పథకం, సమాచారం హక్కు చట్టం,అటవీ హక్కుల చట్టం తేవడంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని అన్నారు. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు గ్రామీణ ప్రాంతాల్లో 3సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 5 లక్షలు మంజూరు చేయాలని అన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు పెరగడంతో పాటు నిత్యావసరాల సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని అన్నారు. దేశంలో మతోన్మాద శక్తులు పెట్రేగి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఆర్ ఎస్ ఎస్ ద్వారా దేశానికి పెను ప్రమాదం పొంచి వుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, కార్యదర్శి కుంచె వసంత రావు, మండల కార్యదర్శి తాడిగడప జయరాజు, పాపారావు, పులి సత్యనారాయణ,పొదిలి సుందరం,చవటపాం బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు గంగవరం మండల పరిషత్ సమావేశం

**ఎంపీడీవో లక్ష్మణరావు**


**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 15:** ఈనెల 16న గంగవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మణరావు తెలిపారు. ఎంపీపీ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగే సర్వసభ్య సమావేశానికి మండలంలోని అందరు ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరు కావాలని కోరారు. అలాగే మండల స్థాయి అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో సమావేశం కు హాజరు కావాలని ఆయన సూచించారు.

## శనేశ్వరస్వామి దర్శించుకున్న జస్టిస్ టి. మల్లికార్జున రావు



**కొత్తపేట, పెన్ పవర్,ఏప్రియల్15:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లికి హైకోర్టు జస్టిస్ శ్రీ టి. మల్లికార్జున రావు మంగళవారంకుటుంబ సమేతంగా విచ్చేసినారు. మందపల్లి లో వేంచేసియున్న శ్రీ శనీశ్వర స్వామిని(మందేశ్వరస్వామి) కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామి వారికి తైలాభిషేకము నిర్వహించినారు.వారికి ముందుగా అర్చకులు ఆలయ మర్యాదలతో వేదమంత్రాలతో స్వాగతం పలికి, వేద ఆశీర్వాదం అందించి స్వామి వారి శేష వస్త్రం, చిత్రపఠం, ప్రసాదములను అందజేసియున్నారు.

## మెట్ల పై జారిపడి వ్యక్తి మృతి




**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 15:** మేడ మెట్లు దిగుతూ ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందిన సంఘటన మండలంలోని పేరవరం గ్రామంలో చోటుచేసుకుంది. సోమవారం ఇంటి మెడ మెట్లు దిగుతుండగా, ప్రమాదవశాత్తు మెట్ల పై నుండి జారిపడి తలకు గాయం అవడం తో మెరుగైన చికిత్స కోసం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున చనిపోయినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారం పై ఆత్రేయపురం ఎస్సై ఎస్. రాము ,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు గంగవరంలో ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే పర్యటన



**గంగవరం పెన్ పవర్ ,ఏప్రిల్ 15:** గంగవరంలో ఈనెల 16న జరిగే ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్(బాబు),మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మిల పర్యటన, వైఎస్సార్సీపీ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల ఇంచార్జ్, జిల్లా బూత్ కమిటీల అధ్యక్షుడు సిహెచ్ రఘునాథ్ విజ్ఞప్తి చేశారు. తొలిత బుధవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో జరిగే మండల పరిషత్ సమావేశానికి ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ (బాబు) హాజరవుతారని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల పాత గంగవరంలో పార్టీ కార్యకర్తల సమావేశం జరుగుతుందన్నారు. మండలంలోని వైసీపీ నాయకులు ,ప్రజాప్రతినిధులు, అభిమానులు హాజరుకావాలని కోరారు.

## గ్రామం లో వికసించిన ప్రతిభా వంతులు

- హైస్కూల్ ప్లస్ విభాగంలో రాష్ట్ర ప్రథమ, జిల్లా మూడవ ర్యాంకులు
- ప్రతిభ సాధించిన ఎంపీపాలెం విద్యార్థినులు







**పెనుమంట్ర, పెన్ పవర్, ఏప్రిల్ 15:** పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం ఎంపీపాలెం గ్రామం వల్లూరు హైస్కూల్ ప్లస్ లో చదువుతున్న ఉండవల్లి సౌమ్య 470 మార్కులకు గాను 461 మార్కులు సాధించి రాష్ట్రంలోనీ 294 హైస్కూల్ ప్లస్ల ల విభాగంలో జూనియర్ ఇంటర్ లో రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించింది.
అదేవిధంగా సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో అల్లం లతామహాలక్ష్మి 1000 మార్కులకు 886 మార్కులతో జిల్లా మూడవ స్థానంలో నిలిచింది. ఉత్తమ ఫలితాలు సాధించిన వీరిని ఆచంట నియోజకవర్గం శాసనసభ్యులు,మాజీ మంత్రి పితాని సత్యనారాయణ,సర్పంచ్ నేలపూడి బేబీరామ్మోహనరావు,జెడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు,ఎంపీపీ దిగమర్తి సూర్య కుమారి,వైస్ ఎంపీపీ తాళం శీను,ఎస్ఎంసి చైర్మన్ జోగి జాన్స్ కుమార్,ప్రధాన ఉపాధ్యాయులు శ్రీధరనరసింహం, కూటమి సభ్యులు మరియు గ్రామ పెద్దలు, అధ్యాపకులు,ఆ విద్యార్థులను అభినందించారు.

# ప్రజాసేవలోని పునరంకితమవుతాం...





**కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రానికి మేలు...**

**అనపర్తి పెన్ పవర్ ఏప్రిల్ 15 :** అధికారంలోకి రావాలనే కాంక్ష కన్నా ప్రజా సేవతో పునీతనమై ప్రజల మధ్యనే ఉండాలన్న ఆకాంక్షతో భారతీయ జనతా పార్టీ ఉందని,ఆ పార్టీ పార్లమెంట్ సభ్యురాలు అన్నారు. అనపర్తి నియోజకవర్గం పలు అభివృద్ధి కార్యక్రమాలను నిమిత్తం అనపర్తి వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ
రాష్ట్ర అభివృద్ధికి డబల్ ఇంజన్ సర్కార్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు అనుగుణంగానే కృషి చేస్తుందని ఎంపీ పురందేశ్వరి అన్నారు. అమృత్ భారత్ స్టేషన్లో భాగంగా తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో అభివృద్ధి చేస్తున్న అనపర్తి రైల్వే స్టేషన్ ను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తో కలిసి ఆమె పరిశీలించారు. అనంతరం అనపర్తి, లక్ష్మీ నరసాపురం, కొమరిపాలెం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనపర్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించేందుకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తో స్టేషన్కు వచ్చినట్లు చెప్పారు. స్టేషన్ అభివృద్ధి పనుల్లో భాగంగా నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిను రెండు ఫ్లాట్ ఫారాలతో పాటు రైల్వే స్టేషన్ కు బయటకు వెళ్లేందుకు అనుగుణంగా నిర్మించాలని రైల్వే ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. దానికి అనుగుణంగా ప్రభుత్వం నుంచి ప్రతిపాదనను సిద్ధం చేస్తామని అన్నారు. అదేవిధంగా కాకినాడ సామర్లకోట కెనాల్ రోడ్డు పి పిపి మోడల్ లో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తుందన్నారు. అనపర్తిలో జన్మభూమి హాల్టు ఇవ్వాలని కోరుతూ కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవును ఎమ్మెల్యేతో కలిసి వినతిపత్రం అందజేసినట్లు చెప్పారు త్వరలోనే హాల్ట్ మంజూరు అవుతుందని హామీ ఇచ్చారు. అనపర్తి ఎస్సి ఏరియాలో 50 లక్షల రూపాయలతో మల్టీ పర్పస్ హాలుకు పురందేశ్వరి శంకస్థాపన చేశారు. అనపర్తి రైల్వే స్టేషన్ లో 30 కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. బిక్కవోలు మండలం కొమరిపాలెం లో రైతు సేవ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆమె వెంట అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, కూటమి నాయకులూ పాల్గొన్నారు.

## సేంద్రీయ సాగు శ్రేయస్కరం -దొండపాటి బాబు





**గోపాలపురం/నల్లజర్ల, పెన్ పవర్, ఏప్రిల్ 15.** సేంద్రీయ సాగు చేయడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని రైతు దొండపాటి బాబు అన్నారు. నల్లజర్ల మండలం సింగరాజుపాలెం గ్రామ సచివాలయం వద్ద మంగళవారం నవధాన్యాల అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రైతు బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి సారం పెరగాలన్న స్వచ్ఛమైన పంటల పండించాలన్న రైతులు రసాయన, క్రిమిసంహారక మందుల వాడకాన్ని తగ్గించాలన్నారు. ప్రకృతి సహజ సిద్ధమైన పచ్చిరొట్ట ఎరువులు వాడడంతో పాటు పంటకు వేప పిండి వంటివి అందించడం ద్వారా నాణ్యమైన ఉత్పత్తులను సాధించవచ్చు అన్నారు. మందులతో పండించిన పంటలు తినడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుందన్నారు. అలాగే చిరుధాన్యాలను వాడడం వల్ల ఆయుష్కాలం పెరుగుతుందన్నారు. తాను కొన్నేళ్లుగా కూరగాయలు సాగు నుండి ఉద్యానవన పంటల వరకు ప్రకృతి సిద్ధంగానే పండిస్తున్నానన్నారు. తమ కుటుంబీకులు వాటిని ఉపయోగించుకోవడంతోపాటు తమ బంధువులకు సైతం అందిస్తున్నామన్నారు. మారుతున్న కాలాన్ని బట్టి ప్రతి ఒక్కరు సేంద్రియ ఎరువులతో పండించిన పంటలను ఆహారంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతు దొండపాటి బాబు, సత్తిబాబు, భాస్కరరావు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంటి శ్రీనివాసరావు, ఎల్ టు మారం కనకదుర్గ, ఐ సి ఆర్, పి వెంకటేష్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు ఫ్రిజ్ లు అందజేత.



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 15:** ఆలమూరు మండలంలోని గుమ్మిలేరు గ్రామంలో సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆధ్వర్యంలో గ్రామంలోని రెండు అంగన్వాడీ కేంద్రాలకు ఫ్రిజ్ లు అందజేశారు. ఆయన సొంత నిధులతో సుమారు 40వేల రూపాయల విలువైన ఈ ఫ్రిజ్ లను మంగళవారం అంగన్వాడి కేంద్రాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అందిస్తున్న పాలు, గుడ్లు,ఇతర సామాగ్రిలను భద్రపరుచుకునేందుకు ఈ ఫ్రిజ్ లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అరుంధతి, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం,ఆశ వర్కర్లు,చంటి బిడ్డ తల్లులు,తదితరులు పాల్గొన్నారు.

## అందరూ చదువుకోవాలి - హెచ్ఎం సతీష్



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 15.** బడి ఈడు పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించి చదివించాలని భీమోలు గ్రామంలోని ప్రత్యేక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అంకండం సతీష్ కోరారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ 5 సంవత్సరములు పూర్తయిన పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలలో చేర్పించాలన్నారు. అలాగే ఐదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులను హైస్కూల్ చదువులకు చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. వారికి కావలసిన పాఠ్య, నోట్ పుస్తకాలు, బ్యాగులు, ఏకరూపు దుస్తులు, బూట్లు ఇవ్వడంతో పాటు నాణ్యమైన విద్య ను వారికి అందించడం జరుగుతుందన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ బిడ్డల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రంలో ఉన్న పదిమంది పిల్లలను కార్యకర్త నాగమణి సహకారంతో ప్రీ ప్రైమరీ పత్రాలు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లు సిఆర్పి కొయ్య నాగరాజు తెలిపారు. ర్యాలీలో విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అందరివాడు -మంగారావు



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 15.** ప్రపంచం మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరి వాడని దేశం కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేశాడని మండలంలోని వెదుళ్ళ కుంట గ్రామానికి చెందిన సంఘ సేవకుడు యంత్ర ప్రగడ మంగారావు అన్నారు. ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు దేవరపల్లి మండలం యాదవోలు గ్రామంలో జరిగాయి. ఆ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంగారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ తన శక్తి యుక్తులను ఉపయోగించి దేశం యొక్క సంక్షేమం దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగాన్ని రచించారన్నారు. ఆ ఫలాలను దేశంలోని అన్ని వర్గాల ప్రజలు అనుభవిస్తున్నారన్నారు. ఆయన పోరాటాల, ఆలోచనల ఫలితంగానే దేశంలో బ్యాంకుల స్థాపన, స్త్రీల స్వేచ్ఛ తో పాటు వారికి విద్య, కార్మిక చట్టాలు,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అయితే అంబేద్కర్ ఆశయం ఒకటేనని ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు. విద్య ద్వారా మాత్రమే మనిషి అనుకున్న లక్ష్యాలను సాధించగలడు అన్నారు. అలాగే స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు సైతం ఇదే విషయాన్ని ప్రస్తావించారన్నారు. విద్య యొక్క గొప్పతనాన్ని గ్రహించిన ఎమ్మెల్యే చదువుకొని ప్రయోజకులు కావాలని కోరుతూ నియోజకవర్గ ప్రజానీకానికి చదువు నిమిత్తం సహాయ సహకారాలు అందిస్తానని ఆనందదాయకం అన్నారు. అటువంటి విద్యావేత్త ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సేవా సంఘం సభ్యులు కే రవి, ఎస్ సుధాకర్, ఎస్ వెంకటేశ్వరరావు, కే అమిత్ చందు, పి టింకు, ఎస్ రాజేష్, కే రామకృష్ణ, ఎస్ తాతారావు, ఎస్ చిన్నబాబు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

# వాదాలకుంటలో అంబేద్కర్ జయంతికి అన్నదానం

**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 15.** మండలంలోని వాదాలకుంట గ్రామంలోని కొత్తపేటలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం రాత్రి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకుని అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సాంప్రదాయ బద్ధంగా అక్కడ ఉన్న కుంతీదేవి అమ్మవారి విగ్రహానికి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బెల్లపు సురేంద్ర, మరపట్ల హరికృష్ణ, పెనుమాల వెంకట్రావు, సాధనాల ఆనందరావు, నేలపాటి నవీన్, బెల్లపు నాగేంద్ర, దేశాబత్తుల దుర్గారావు, దవులూరి చిన్న వెంకయ్య, పాముల మోషే తదితరులు పాల్గొన్నారు.



# ఏపీకి వచ్చేస్తున్న ఫ్రీ బస్సులు



**విజయవాడ, ఏప్రిల్ 15, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు పథకం అమలుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు కనపడుతుంది. ఆర్టీసీపై భారం పడకుండా ఎలక్ట్రికల్ త్తు బస్సులను రాష్ట్ర ప్రభుత్వం రెడీ చేస్తుంది. అయితే ఈ పథకం త్వరలోనే అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించినట్లు తెలసింది. అందుకోసమే అంతా సిద్ధం చేసిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేయాలని నిర్ణయించి ఈ మేరకు ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే మొదటి దశలో కొన్ని బస్సులను కొనుగోలు చేసిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లోని ముఖ్యమైన నగరాలకు, పట్టణాలకు పంపుతూనిర్ణయం తీసుకుంది. తక్కువ ఖర్చుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించేందుకు ఇవి ఉపయోగపడనున్నాయి. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు పథకం పై వివిధ రాష్ట్రాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం ఆర్టీసీపై భారం పడకుండా ఉండేందుకు కొన్నిముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. గత ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు ఎన్నికల ప్రచారంలో స్పష్టమైన ఇచ్చిన హామీ అమలు చేయకపోతే మహిళల్లో వ్యతిరేకత వస్తుందని భావించిన ప్రభుత్వం త్వరలోనే ఈ పథకాన్ని అమలుచేయాలని భావిస్తూ ఎలక్ట్రికల్ బస్సులను పెద్ద సంఖ్యలో కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దీనివల్ల ఉచిత ప్రయాణం పెద్దగా ఖర్చు లేకుండానే, భారం ఆర్టీసీపైనా, ప్రభుత్వంపైన పడకుండానే నామమాత్రంగా వ్యయంఅవుతుందని ప్రభుత్వం అంచనాలు వేస్తుంది. నగరాలకు కేటాయించి... అందులోనూ కొన్ని నిర్ణయాలు ఇతర రాష్ట్రాలకు భిన్నంగా తీసుకుంది. ఉచిత బస్సు ప్రయాణం జిల్లాల వరకే పరిమితం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఎక్కువగా సిటీ బస్సుల్లో ఎక్కువ మంది ఉచితంగా నిత్యం తిరిగే అవకాశముందని భావించిన ప్రభుత్వం మొదటి దశలో 750 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేస్తుంది. ఇందులో వంద బస్సులు విశాఖపట్నానికి కేటాయించారు. మరో వంద బస్సులు విజయవాడకు ఇచ్చారు. గుంటూరుకు వంద, నెల్లూరుకు వంద, కర్నూలుకు యాభై బస్సులతో పాటు కాకినాడ, రాజమండ్రి, కడప మరియు అనంతపురం డిపోలకు 50 బస్సులు కేటాయించనున్నారు. తిరుపతితో పాటుమంగళగిరి డిపోలకు 50 బస్సులు కేటాయించారు. ఈ బస్సులకు ఛార్జింగ్ స్టేషన్లు సంబంధిత డిపోలలో ఏర్పాటు చేయనున్నారు. రద్దీ ఎక్కువగా ఉన్నచ్చోట ఈ బస్సుల కేటాయింపు చేస్తూ భారం తగ్గించుకునే ప్రయత్నంలో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది

# వక్ఫ్ బోర్డుపై సుప్రీంకు వైసీపీ... తప్పు పట్టిన బీజేపీ



**విశాఖపట్టణం, ఏప్రిల్ 15, పెన్ పవర్:** వక్ఫ్ బోర్డు చట్టం విషయంలో వైఎస్ఆర్‌సీపీ వ్యవహరిస్తున్న తీరుపై ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. నాడు అధికారంలో ఉండి ఆంధ్రప్రదేశ్ అంతటా వక్ఫ్ భూములు లూటీ అయినప్పుడు కళ్లుమూసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు ముస్లింల రక్షకుల్లా నటిస్తోందని విమర్శించారు. వైఎస్ఆర్‌సీపీ వక్ఫ్ చట్టాన్ని రక్షించడానికి కాదు %-% వారి పాలనలో వక్ఫ్ ఆస్తులు కబ్జా చేసిన నేరస్తులను కాపాడడానికే నేడు సుప్రీంకోర్టు లో సవాల్ చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మైనారిటీలంటే నిజమైన ప్రేమ కాదు , వారిని ఓటు బ్యాంక్ గానే చూస్తున్నారన్నారు. ఇప్పుడేమో కోర్టులను కూడా వాడుకుని తమ పాపాల్ని కడిగేసుకునే ప్రయత్నం చేస్తున్నారని.. ఇది అసహ్యకరమైన రాజకీయ నాటకమని విష్ణు విమర్శించారు. వక్ఫ్ బిల్లును చట్టంగా చేయడం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టులో వైఎస్ఆర్‌సీపీ పిటిషన్ వేసింది. ముస్లిం సమాజం ఆందోళనలను పరిష్కరించడంలో వైఫల్యం, రాజ్యాంగ ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణిస్తూ వక్ఫ్ చట్టాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశామని వైఎస్ఆర్‌సీపీ తెలిపింది. ఈ బిల్లు రాజ్యాంగంలోని ఆర్టికల్ 13, 14, 25 , 26 లను ఉల్లంఘిస్తుందని పిటిషన్‌లో పేర్కొంది. . ప్రాథమిక హక్కులు, చట్టం ముందు సమానత్వం, మత స్వేచ్ఛ , మతపరమైన వర్గాలు తమ సొంత వ్యవహారాలను నిర్వహించడానికి స్వయంప్రతిపత్తిని రాజ్యాంగం హామీ ఇచ్చిందన్నారు. సెక్షన్ 9 , 14 కింద ముస్లిమేతర సభ్యులను చేర్చడం వక్ఫ్ సంస్థల అంతర్గత పనితీరులో జోక్యంగా పరిగణించాలని.. ఈ నిబంధన బోర్డుల మతపరమైన లక్షణాన్ని, పరిపాలనా స్వేచ్ఛను దెబ్బతీస్తుందని వైసీపీ తన పిటిషన్ లో పేర్కొంది. వక్ఫ్ చట్టం-2025 సవరణ బిల్లుపై సుప్రీంకోర్టులో పలువురు పిటిషన్లు దాఖలు చేశారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు, ఇతర ముస్లిం సంస్థలు, ఈ చట్టం రాజ్యాంగ విరుద్ధమని, ముస్లిం ఆస్తుల సేకరణకు వ్యతిరేకమని వాదిస్తూ పిటిషన్ వేశాయి. అసదుద్దీన్ ఓవైసీ, తృణమూల్ కాంగ్రెస్ తో పాటు తమిళనాడులో రాజకీయ పార్టీ పెట్టిన విజయ్ కూడా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లు ప్రధానంగా వక్ఫ్ చట్టంలోని సవరణలు రాజ్యాంగ విరుద్ధమని, మత స్వేచ్ఛను ఉల్లంఘిస్తాయని, వక్ఫ్ ఆస్తుల నిర్వహణపై ప్రభావం చూపుతాయని వాదిస్తూ దాఖలు చేశారు. నిజానికి వక్ఫ్ చట్టాన్ని పార్లమెంట్ లో వైఎస్ఆర్‌సీపీ వ్యతిరేకించింది. లోక్ సభలో బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశారు. అయితే రాజ్యసభలో మాత్రం అనుకూలంగా ఓటేశారన్న ప్రచారం జరుగుతోంది. తాము బిల్లును వ్యతిరేకిస్తామని రాజ్యసభలో వైసీపీ పక్ష నేత సుబ్బారెడ్డి ప్రకటించారు. కానీ విపక్ష సభ్యులు .. వక్ఫ్ బిల్లును వ్యతిరేకించిన వారి ఓట్లు చూస్తే సరిపోలలేదు. మూడు ఓట్లు వక్ఫ్ బిల్లుకు మద్దతుగా ఎక్కువగా వచ్చాయి. అదే సమయంలో వ్యతిరేకించిన వారి ఓట్లు తక్కువగా వచ్చాయి. వైసీపీ సభ్యుల్లో ఒకరైన గుజరాత్ కు చెందిన పరిమిళ్ నత్వానీ బిల్లుకు అనుకూలంగా ఓటేశారని అంటున్నారు. ఆయన ఒక్కరే కాదని.. మరో ఇద్దరు, ముగ్గురు కూడా బిల్లుకు వ్యతిరేకంగా ఓటేశారని అంటున్నారు. విప్ జారీ చేశామని వైఎస్ఆర్‌సీపీ అంటున్నా.. ఓటింగ్ అయిపోయిన తర్వాత జారీ చేశారని టీడీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే తాము బిల్లును సమర్థించడం లేదని నిరూపించుకునేందుకు వైసీపీ కోర్టులోనూ పిటిషన్లు దాఖలు చేసినట్లుగా భావిస్తున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోక్ సభలో..రాజ్యసభలో వక్ఫ్ బిల్లును వ్యతిరేకించింది. కానీ రాజ్యసభ ఓటింగ్ సమయంలో కొంత మంది వైసీపీ సభ్యులు వక్ఫ్ బిల్లుకు మద్దతుగా ఓటేశారన్న ప్రచారం జరిగింది. అయితే తాము విప్ జారీ చేశామని వైసీపీ తెలిపింది. పలు పార్టీలు, వ్యక్తులు ఇప్పటికే సుప్రీంకోర్టులో పిటిషన్లు వేయగా వారితో పాటు వైసీపీ కూడా దాఖలు చేసింది.

# లిక్కర్ స్కాంలో రహస్యంగా విచారణ




**నెల్లూరు, ఏప్రిల్ 15, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాంలో కీలక నిందితుడిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి కోసం సిట్ బృందాలు గాలింపు ప్రారంభించాయి. హైదరాబాద్‌లో అరెటా హాస్పిటల్‌తో పాటు మరికొన్ని చోట్ల సిట్ బృందాలు సోదాలు చేస్తున్నాయి. హైదరాబాద్‌లో రాజ్ కసిరెడ్డి ఇల్లు, ఆఫీసుల్లోనూ సోదాలు చేస్తున్నారు. దాడుల్లో పాల్గొంటున్న సుమారు 10 నుంచి 15 సిట్ బృందాలు పాల్గొంటున్నాయి. వైఎస్ జగన్ ప్రభుత్వంలో ఐటీ సలహాదారుగా వ్యవహరించిన రాజ్ కసిరెడ్డి లిక్కర్ స్కాంపై సిట్ విచారణకు హాజరుకాకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. ఆయన ముందస్తు బెయిల్ విజ్ఞప్తిని కోర్టు తిరస్కరించినా విచారణకు హాజరు కావడం లేదు. ఏపీ మద్యం స్కాంలో సైలెంట్‌గా సీఐడీ సిట్ తన తాను పని చేసుకుపోతోంది. కీలక పాత్రధారులకు నోటీసులు జారీ చేస్తోంది. వారంతా కోర్టుకు వెళ్తున్నారు. కానీ హైకోర్టులో మాత్రం సానుకూల ఫలితం రావడం లేదు. ఏపీ లిక్కర్ స్కాంలో కర్త, కర్మ, క్రియ కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటూ విజయసాయిరెడ్డి గతంలో ప్రకటించారు. రాజ్ కసిరెడ్డిపై సీఐడీ ఎప్పుడో దృష్టి పెట్టింది. నోటీసులు జారీ చేసింది. ఆయన నోటీసులను తాజాగా హైకోర్టులో సవాల్ చేశారు. తనపై దూకుడైన చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసి ఆయన పిటిషన్ డిస్మిస్ చేసింది. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి జగన్ ఐటీ సలహాదారుగా నియమించారు. ఏపీ లిక్కర్ స్కాంపై సీఐడీ చాలా లోతుగా దర్యాప్తు చేసింది. చాలా విషయాలు వెలుగులోకి తెచ్చిందని చెబుతున్నారు. ఏపీబీసీఎల్ మాజీ ఎండీ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి మొత్తం వ్యవహారాలపై రోజుల తరబడి స్టేట్ మెంట్ ఇచ్చారు. న్యాయమూర్తి ముందు కూడా వాంగ్మూలం ఇచ్చారు. దీంతో ఈ స్కాంలో కీలకంగా ఉన్న వారి గుట్టు అంతా బయటపడుతోందని చెబుతున్నర్నా. ఇప్పటికే మిథున్ రెడ్డికి ఈ స్కాంలో ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. అయితే ఆయన సుప్రీంకోర్టు నుంచి రిలీఫ్ తెచ్చుకున్నారు. వైసీపీ హయాంలో లిక్కర్ పాలసీపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి . వైసీపీ గెలవగానే ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మద్యం దుకాణాలు ఏర్పాటు చేశారు. మద్యనిషేధం పేరిట దుకాణాలు తగ్గిస్తామని చెప్పి ఈ నిర్ణయం తీసుకున్నారు. అనూహ్యంగా బయట దొరికే బ్రాండ్ల మద్యం మొత్తం ఏపీలో బ్యాన్ చేశారు. కేవలం కొన్ని కంపెనీలు.. అది కూడా ఏపీ లోనే మద్యం అమ్మే కంపెనీలకే ఆర్డర్లు ఇచ్చారు. అవన్నీ వైసీపీ నేతలవన్న ఆరోపణలు ఉన్నాయి. టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాటిపై దర్యాప్తు ప్రారంభించింది. ఈడీ కూడా విచారణ చేయాలని సిఫారసు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కు సంబంధించి హైదరాబాద్ లో ఏపీ సిట్ బృందాలు సోదాలు జరుపుతున్నాయి. రాజ్ కసిరెడ్డి కోసం హైదరాబాద్ లో గాలిస్తున్నాయి. రాయదుర్గం పోలీసుల సాయంతో అరెటా ఆసుపత్రిలో ఏపీ సిట్ బృందాలు సోదాలు చేశాయి. రాజ్ కసిరెడ్డి కుటుంబసభ్యులు అరెటా ఆసుపత్రిలో డైరెక్టర్లుగా ఉన్నారు. విచారణకు హాజరుకాకుండా కసిరెడ్డి హైదరాబాద్ లో తలదాచుకున్నట్లు సిట్ అనుమానిస్తోంది. ఏపీ లిక్కర్ స్కామ్ లో రాజ్ కసిరెడ్డి కీలకపాత్ర పోషించినట్లు గుర్తించాయి. జూబ్లీహిల్స్ తో పాటు గచ్చిబౌలి, ఫైనాన్స్ డిస్ట్రిక్ లో ఏపీ సిట్ బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. రాజ్ కసిరెడ్డి దేశం దాటి వెళ్లకుండా ఇప్పటికే ఎల్ఓసీ ఇచ్చారు ఏపీ పోలీసులు. సిట్ విచారణకు హాజరుకావాలని ఏపీ హైకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ తప్పించుకుని తిరుగుతున్నారు రాజ్ కసిరెడ్డి. జూబ్లీహిల్స్ లోని రాజ్ కసిరెడ్డి నివాసానికి ఏపీ సిట్ బృందం నోటీసులు అంటించనుంది.

# 19వతేదీన ఏం జరగబోతోంది...

**విదేశీ టూర్ లలో కార్పొరేటర్లు**

**విశాఖపట్టణం, ఏప్రిల్ 15, పెన్ పవర్:** స్టీల్ సిటీలో రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. వైసీపీకి విశాఖలో మరో షాక్ తగిలింది. ఊహించినట్లుగానే ఆ పార్టీ నుంచి కార్పొరేటర్లు ఒక్కరొక్కరుగా చేజారిపోతున్నారు. తాజాగా వైసీపీ కార్పొరేటర్ తిప్పల వంశి జనసేన గూటికి చేరారు. మాజీ మంత్రి జనసేన నాయకుడు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సమక్షంలో ఆయన జనసేన కండువా కప్పుకున్నారు. 74వ వార్డు కార్పొరేటర్ గా కొనసాగుతున్న వంశీ వైసీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తనయుడు.తిప్పలనాగిరెడ్డి తొలి నుంచి వార్డు అభివృద్ధిపై తమకు నిధులు కేటాయించడం లేదన్న అసంతృప్తితో రగిలిపోతున్నారంట. నిధుల కేటాయింపు విషయమై వంశీ కౌన్సిల్ సమావేశాల్లో పలు సందర్భాల్లో అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఐనా ఎటువంటి నిధులు కేటాయించకపోవడంతో చివరకు పార్టీ మారాలని నిర్ణయించుకొని జనసేనలో చేరిపోయారు. వంశీ జనసేనలో చేరడంతో గ్రేటర్ పీఠం కూటమి కైవసం చేసుకోబోతుందంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పై అవిశ్వాస తీర్మానానికి సంబంధించి సమయం దగ్గర పడుతుండడంతో నగరంలో పొలిటిక్స్ ఒక్కసారిగా వేడెక్కాయి. ఈనెల 19న అవిశ్వాస తీర్మానానికి సంబంధించి ఓటింగ్ జరగనుంది. దీంతో కొద్దిరోజులుగా క్యాంపు రాజకీయాలు ఊపందుకున్నాయి. అవిశ్వాస తీర్మానం నెగ్గి మేయర్ పీఠం దక్కించుకుంటామని టిడిపి బలంగా చెబుతోంది. ఎట్టి పరిస్థితుల్లో మేయర్ పదవిని నిలుపుకుంటామని వైసీపీ ధీమా వ్యక్తం చేస్తోంది. రెండు పార్టీలు క్యాంప్ రాజకీయాలకు తెరలేపాయి. కొంతమంది కార్పొరేటర్లను విదేశాలకు తరలించినట్లు జోరుగా ప్రచారం కూడా సాగుతోంది. అయితే మేయర్ పీఠం కైవసం చేసుకోవడానికి 74 మంది సభ్యుల అవసరంకాగా..ఇప్పటికే కూటమికి 70 మంది సభ్యులు సహకారం ఉంది.వీరితో పాటు మరో ఐదుగురు వైసీపీ సభ్యులు తమతో టచ్ లో ఉన్నారని పలు సందర్భాల్లో కూటమి నేతలు చెబుతున్నారంట. దీనికి తగ్గట్టుగానే వంశీ పార్టీ మారడంతో వైసీపీ వర్గాల్లో టెన్షన్ స్టార్ట్ అయిందట. దీంతో కార్పొరేటర్లు జారిపోకుండా శ్రీలంకలో శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. అటు కూటమి సైతం మలేసియాలో ప్రత్యేక క్యాంపును ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. జనసేన సైతం కౌలాలంపూర్ లో స్పెషల్ క్యాంపును ఏర్పాటు చేసిందట. 2021లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని వైసీపీ దక్కించుకుంది. 98 డివిజన్లు ఉన్న గ్రేటర్ విశాఖలో..58 డివిజన్లలో వైసీపీ విజయం సాధించింది. టిడిపి 29 స్థానాలకు పరిమితం అయింది. జనసేన మూడు చోట్ల గెలిచింది. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో చాలామంది వైసీపీ కార్పొరేటర్లు కూటమిలో చేరారు. టీడీపీతో పాటు జనసేనలోకి అధిక సంఖ్యలో చేరడంతో కూటమి బలం పెరిగింది.దీనికి తోడు కూటమికి చెందిన ఎమ్మెల్యేలతో పాటు ఎంపీలు ఉన్నారు. ఎక్స్ ఆఫీషియో సభ్యులుగా వారు సైతం ఓటింగ్ కు వచ్చే అవకాశం ఉంది. అయితే వైసీపీ ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా చాలామంది కార్పొరేటర్లు..ముఖం చాటేస్తున్నారంట. బహిరంగంగానే తాము కూటమికి మద్దతు తెలుపుతామని కొంతమంది చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో ఈనెల 19న జరిగే అవిశ్వాస తీర్మానం ఓటింగ్ లో కూటమి నెగ్గడం ఖాయమనే చర్చ నడుస్తోంది. మరి 19న జరిగే అవిశ్వాస తీర్మానంతో విశాఖ నగర పొలిటికల్ సీన్ మారుతుందా లేదా? ఆ రోజు అసలేం జరుగుతుందో చూడాలి.

# భర్తే...యముడు...

## ఇంట్లో చెప్పకుండా రెండేళ్లు మేనేజ్

**విశాఖపట్టణం, ఏప్రిల్ 156, పెన్ పవర్:** వారిద్దరి కులాలు వేరు.. మనసులు కలిశాయి.. పెళ్లి చేసుకోవాలని డిసైడ్ అయ్యారు. పెళ్లి జరిగి రెండేళ్లు అయ్యింది. ఈ విషయాన్ని భర్త తల్లిదండ్రులకు చెప్పకుండా మేనేజ్ చేశాడు. భార్య గర్భవతి అయ్యింది. రేపో మాపో పండంటి బిడ్డకు జన్మ ఇవ్వనుంది. అంతలో కట్టుకున్న భార్యని ఆ లోకం నుంచి పంపించేశాడు భర్త. సంచలన రేపిన ఈ ఘటన విశాఖ సిటీలో చోటు చేసుకుంది. పోలీసులు చెప్పిన కథనం ప్రకారం.. దువ్వాడకు చెందిన జ్ఞానేశ్వర్, సిటీలోని ఓ ప్రాంతానికి చెందిన అనూషను ప్రేమించాడు. అనూష తల్లికి చూపు మందగించింది. నాలుగేళ్ల కిందట తండ్రి చనిపోయాడు. ఆ ఇంటికి ఆమె పెద్ద దిక్కు అయ్యింది. మూడేళ్ల కిందట జ్ఞానేశ్వర్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. అయితే వీరిద్దరు కులాలు వేరు వేర్వేరుజ్ఞానేశ్వర్ రెండు ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలు నడుపుతున్నాడు. డబ్బులకు కొదవలేదు. పెళ్లి జరిగి మూడేళ్లు గడిచినా భార్యను తల్లిదండ్రులకు పరిచయం చేయలేదు జ్ఞానేశ్వర్. పెళ్లి జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పకుండా సిటీలో ఉద్యోగం చేస్తున్నానని వారిని నమ్మించాడు. అత్తమామల వద్దకు వెళ్దామని భార్య ఎప్పుడు అడిగినా రకరకాల కారణాలు చెప్పి తప్పించుకునేవాడు.భార్య అనూష గర్భవతి అయ్యింది. ప్రస్తుతం ఎనిమిదో నెల. వచ్చేవారంలో ఆమెకి డెలివరీ డేట్ ఇచ్చారు డాక్టర్లు. ఇప్పుడున్న సమయంలో భార్య డెలివరీ అయితే తల్లిదండ్రులతో లేనిపోని సమస్యలు వస్తాయని భావించాడు. ఇప్పుడున్న పరిస్థితుల్లో భార్యని ఏదోవిధంగా చంపేయడమే బెటరని నిర్ణయానికి వచ్చాడు.భార్యను వదిలించుకునేందుకు రకరకాల స్కెచ్‌లు వేశాడు. తనకు క్యాన్సర్ వచ్చిందని ఒకసారి, విడాకులు తీసుకుని వేరే పెళ్లి చేసుకోవాలని భార్యను కన్విన్స్ చేసే ప్రయత్నం చేసేవాడు. అందుకు భార్య ససేమిరా చెప్పింది. ఈ క్రమంలో భార్యభర్తల మధ్య తరచుగా గొడవలు జరిగేవి.గర్భిణిగా ఉన్న అనూషకు నెలలు నిండాయి. సోమవారం ఆమెని ఆసుపత్రిలో చేరాల్సి ఉంది. అక్కడే తన స్కెచ్‌ని పక్కాగా అమలు చేశాడు జ్ఞానేశ్వర్. ఆసుపత్రికి తోడు తీసుకెళ్లేందుకు అమ్మమ్మను రెండు రోజుల కిందట ఇంటికి పిలిచాడు. ఆదివారం రాత్రి భార్యాభర్తలు కలిసి నిద్రపోయాడు. ఇదే సరైన సమయమని భావించాడు భర్త.సోమవారం వేకువజామున నిద్రలో ఉన్న భార్యను గొంతు నులిమి హత్య చేశాడు. తెల్లారిపోయింది.. మనుమరాలు నుంచి కనీసం ఉలుకు పలుకు లేదు. దీంతో వాళ్ల అమ్మమ్మ కంగారుపడి జ్ఞానేశ్వర్‌ను పిలిచింది. పైకి ఏమీ తెలియనట్టు స్థానికులతో కలిసి భార్యను కేజీహెచ్‌కు తరలించాడు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు.దీనిపై స్థానికుల్లో అనుమానాలు మొదలయ్యాయి. చివరకు ఈ వ్యవహారం పోలీసుల వద్దకు చేరింది. జ్ఞానేశ్వర్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు పీఎం పాలెం పోలీసులు. దీంతో అసలు విషయం బయటపడింది. ప్రేమ పేరుతో అనూషను నమ్మించి మోసం చేశానని తెలిపాడు. ఆమెని వదిలించుకునే ప్రయత్నంలో హత్య చేసినట్టు అంగీకరించాడు.

# ఏపీలో ఐదు చోట్ల రోప్ వేలు

**కర్నూలు, ఏప్రిల్ 15, పెన్ పవర్:** ఏపీలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ముఖ్యంగా పర్యాటక రంగానికి పెద్ద పీట వేస్తోంది. ఇప్పటికే సీ ప్లేన్ తో ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలను కలుపుతూ మార్గాన్ని ఏర్పాటు చేసింది. విజయవంతంగా సిప్లేన్లను నడుపుతోంది. ఇప్పుడు మరో అడుగు ముందుకు వేసి రాష్ట్రవ్యాప్తంగా రోప్ వేల నిర్మాణం పై ఫోకస్ పెట్టింది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఐదు చోట్ల వీటిని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఎందుకు సంబంధించి నేషనల్ హైవే లాజిస్టిక్ అథారిటీతో ఒప్పందం చేసుకుంది రాష్ట్ర ప్రభుత్వం.రోప్ వేలు ఇప్పటికే విశాఖ నగరంలో అందుబాటులో ఉన్నాయి. నగరంలోని కైలాసగిరి వద్ద వీటిని ఏర్పాటు చేశారు. పర్యాటకులను సైతం ఆకట్టుకుంటున్నాయి. అయితే తాజాగా ఐదు చోట్ల వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. చిత్తూరు జిల్లాలోని బోయకొండ గంగమ్మ ఆలయం, నంద్యాల జిల్లాలోని అహోబిలం, పల్నాడు జిల్లాలోని కోటప్పకొండ, విజయవాడలోని భవానీ ద్వీపం, తూర్పుగోదావరి జిల్లాలోని కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయం దగ్గర ఏర్పాటు చేయనున్నారు. రూప్ వేలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును తీసుకొస్తోంది కూటమి ప్రభుత్వం.2014లో టిడిపిఅధికారంలోకి వచ్చింది. ఆ సమయంలోనే ఈ ప్రాజెక్టుల కోసం ప్లాన్ చేసింది. అప్పటిలో నివేదికలను సైతం రూపొందించింది. అయితే తర్వాత వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని పెద్దగా పట్టించుకోలేదు. మళ్లీ ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో కొంత కదలిక వచ్చింది. ఇప్పటికే పర్యాటక శాఖ అధికారులు కొన్ని ప్రాంతాల్లో స్థల పరిశీలన చేశారు. ఒకటి రెండు చోట్ల డిపిఆర్లను సైతం తయారు చేశారు. జాతీయ రహదారుల లాజిస్టిక్ అథారిటీతో మాట్లాడిన తర్వాత రూప్ వేల నిర్మాణానికి అడుగులు వేయాలని పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు భావిస్తున్నారు. అవసరం అనుకుంటే ప్రభుత్వం సైతం నిధులు వెచ్చించేందుకు ఆలోచన చేస్తోంది. ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పాలనలో పర్యాటక రంగానికి ఆశించిన స్థాయిలో కేటాయింపులు లేవు. ఆ శాఖలో అభివృద్ధి కూడా అంతంతమాత్రంగానే ఉండేది. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం పర్యాటక రంగంపై దృష్టి పెట్టడం విశేషం. మరోవైపు రాష్ట్రంలో డ్రోన్ రంగంలో పెట్టుబడిదారులు, వ్యాపారులు, ప్రజలను అనుసంధానం చేసేందుకు ఏపీ డ్రోన్ మార్ట్ పేరిట ఓ పోర్టల్ ను డ్రోన్ కార్పొరేషన్ అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. డ్రోన్ల తయారీ రంగంలో ఉన్న అపార అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తగిన ప్రతిపాదనలతో రావాలని సంస్థ కోరింది. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం డ్రోన్ల హబ్ గా అమరావతిని తీర్చిదిద్దాలని భావిస్తోంది. అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది

## ఇది మామూలు దెబ్బ కాదు: పంజాబ్‌కు బిగ్ షాక్..
# ఐపీఎల్ నుంచి వరల్డ్ క్లాస్ పేసర్ ఔట్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ జట్టుకు ఊహించని షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ లాకీ ఫెర్గ్యూసన్ మోకాలి గాయం కారణంగా మిగతా ఐపీఎల్ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. "న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ లాకీ ఫెర్గ్యూసన్ కాలికి చాలా తీవ్రమైన గాయమైంది. అతను ఐపీఎల్ మిగతా మ్యాచ్ లకు దూరం కానున్నాడు". అని పంజాబ్ కింగ్స్ తెలిపింది. బౌలింగ్ లో కాస్త బలహీనంగా ఉన్న పంజాబ్ కింగ్స్ ఫెర్గ్యూసన్ కు మిస్ కావడం ఆ జట్టుకు పెద్ద ఎదురు దెబ్బ.

ఈ కివీస్ పేసర్ స్థానంలో ఇంకా ఎవరినీ ఎంపిక చేయలేదు. శనివారం (ఏప్రిల్ 12) సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్ ఆడుతుండగా ఫెర్గ్యూసన్ గాయపడ్డాడు. ఈ మ్యాచ్ లో కేవలం రెండు బంతులు మాత్రమే బౌలింగ్ చేసి కాలు పట్టుకొని ఇబ్బందిగా కనిపించాడు. ఎడమ తొడను పట్టుకుని కుంటుతూ కనిపించాడు. బౌలింగ్ చేయలేక పోవడంతో అతడు పెవిలియన్ కు చేరాడు. ఫెర్గుసన్ గాయం పంజాబ్ కు పెద్ద మైనస్ గా మారింది.

మొదట బ్యాటింగ్ చేసి పంజాబ్ 245 పరుగుల భారీ స్కోర్ చేసినా.. సన్ రైజర్స్ అలవోకగా లక్ష్యాన్ని ఛేజ్ చేసింది. గాయంతో ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమైన ఈ న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్.. ఆ తర్వాత కోలుకొని ఐపీఎల్ 2025 ఆడాడు. అయితే అతనికి మరోసారి గాయం కావడంతో స్వదేశానికి పయనం కానున్నాడు. ఐపీఎల్ 2025 మెగా ఆక్షన్ లో పంజాబ్ కింగ్స్ ఫెర్గుసన్ ను రూ.2 కోట్ల కనీస ధరకు దక్కించుకుంది. ఐపీఎల్ లో ప్రస్తుతం పంజాబ్ బాగా రాణిస్తుంది. ఆడిన ఐదు మ్యాచ్ ల్లో మూడు విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉంది. మంగళవారం (ఏప్రిల్ 15) కోల్ కతా నైట్ రైడర్స్ తో కీలక మ్యాచ్ కు సిద్ధమవుతుంది. నేడు జరగనున్న ఈ మ్యాచ్ లో గెలిస్తే టాప్ 4 లో నిలుస్తుంది.

# పాకిస్థాన్ బ్యాటర్ సంచలనం.. సెంచరీలతో కోహ్లీ, బట్లర్, గేల్ రికార్డ్ సమం

**హైదరాబాద్ పెన్ పవర్:**పాకిస్తాన్ క్రికెటర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ టీ20 క్రికెట్ లో తన హవా చూపిస్తున్నాడు. ముఖ్యంగా 2025 లో పొట్టి ఫార్మాట్ లో సెంచరీల వర్షం కురిపిస్తున్నాడు. తన అసాధారణ ఫామ్ తో ఒకే క్యాలెండర్ ఇయర్ లో నాలుగు సెంచరీలు చేసి స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, శుభ్‌మాన్ గిల్, జోస్ బట్లర్, క్రిస్ గేల్‌ల సరసన చేరడం విశేషం. పాకిస్తాన్ సూపర్ లీగ్ 2025 లో ఇస్లామాబాద్ యునైటెడ్ తరపున ఓపెనర్‌గా బరిలోకి దిగిన సాహిబ్‌జాదా ఫర్హాన్.. పెషావర్ జల్మిపై సోమవారం (ఏప్రిల్ 14) జరిగిన మ్యాచ్ లో సెంచరీ కొట్టడం ద్వారా ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్ లో కేవలం 52 బంతుల్లో 203.85 స్ట్రైక్ రేట్‌తో 106 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్ లో 13 బౌండరీలు, ఐదు సిక్సర్లు ఉన్నాయి. ఈ సెంచరీతో క్యాలెండర్ ఇయర్ లో నాలుగు టీ20 సెంచరీలు చేసిన ఐదో ఆటగాడిగా నిలిచాడు. వెస్టిండీస్ దిగ్గజ క్రికెటర్ యూనివర్స్ బాస్ క్రిస్ గేల్ 2011లో తొలిసారిగా ఈ ఘనత సాధించాడు. 2016లో 'రన్ మెషిన్' విరాట్ కోహ్లీ ఈ జాబితాలో చేరగా.. ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ జోస్ బట్లర్ 2022లో.. శుభ్‌మన్ గిల్ 2023లో ఈ అరుదైన ఫీట్ అందుకున్నారు.

సాహిబ్జాదా ఈ సంవత్సరం తన తొలి సెంచరీని పెషావర్ రీజియన్ తరపున ఆడుతున్నప్పుడు సాధించాడు. మార్చి 15న అతను 59 బంతుల్లో 114 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు.



ఆ తర్వాత వారం రోజుల్లోనే క్వెట్టాపై జరిగిన మ్యాచ్‌లో 72 బంతుల్లో 162 పరుగులు.. పాకిస్తాన్ నేషనల్ టీ20 కప్ సెమీఫైనల్ మ్యాచ్‌లో అబోటాబాద్‌తో 72 బంతుల్లో 148 పరుగులు చేసి మరోసారి సెంచరీ సాధించాడు. నాలుగో సెంచరీ సోమవారం (ఏప్రిల్ 14) పెషావర్ జల్మిపై బాదాడు. అతని విధ్వంసకర ఇన్నింగ్స్ తో ఇస్లామాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది.

# శ్రేయస్ అయ్యర్‌కు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ ఏడాది భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలో కీలక పాత్ర పోషించిన టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు మార్చి నెలకు గాను ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు వరించింది.ఐసీసీ మెగా ఈవెంట్ ఛాంపియన్స్ ట్రోఫీలో అయ్యర్ 243 రన్స్‌తో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 30 ఏళ్ల ఈ స్టార్ ప్లేయర్ మార్చిలో మూడు మ్యాచ్ ల్లో 57.33 సగటున, 77.47 స్ట్రైక్ రేట్‌తో 172 పరుగులు చేశాడు. ఇక మార్చి నెలకు గాను ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు కోసం అయ్యర్‌తో పాటు న్యూజిలాండ్‌కు చెందిన జాకబ్ డఫీ, రచిన్ రవీంద్రలు కూడా పోటీ పడ్డారు. వారిద్దరినీ అధిగమించి అయ్యర్ ఈ అవార్డును గెలుచుకోవడం విశేషం. ఈ సందర్భంగా తనకు దక్కిన ఈ గౌరవం పట్ల అయ్యర్ హర్షం వ్యక్తం చేశాడు. "మార్చి నెలలో ఐసీసీ పురుషుల ప్లేయర్ ఆఫ్ ది మంత్ గా ఎంపిక కావడం నాకు నిజంగా గౌరవంగా ఉంది. ఈ గుర్తింపు చాలా ప్రత్యేకమైంది. ముఖ్యంగా మనం ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన నెలలో నాకు ఈ అవార్డు రావడాన్ని నేను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను. ఇంత పెద్ద వేదికపై భారత్ విజయానికి తోడ్పడగలగడం ప్రతి క్రికెటర్ కల. నా సహచరులు, కోచ్‌లు, సహాయక సిబ్బంది వారి అచంచలమైన మద్దతు, నమ్మకానికి నా కృతజ్ఞతలు. అభిమానులకు కూడా హృదయపూర్వక ధన్యవాదాలు. వారి ప్రోత్సాహం మమ్మల్ని అడుగడుగునా ముందుకు నడిపిస్తున్నాయి" అని అయ్యర్ తెలిపాడు.ఛాంపియన్స్ ట్రోఫీలో గ్రూప్ దశలో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో అయ్యర్ 98 బంతుల్లో 79 పరుగులు చేశాడు. అలాగే సెమీ-ఫైనల్లో ఆస్ట్రేలియాపై భారతదేశం సాధించిన విజయంలో అతను 62 బంతుల్లో 45 పరుగులు చేసి కీరోల్ పోషించాడు. అలాగే ఫైనల్లో న్యూజిలాండ్‌పై 62 బంతుల్లో 48 రన్స్ బాదిన అయ్యర్, టీమిండియాను గెలిపించాడు.

కాగా, ఈ అవార్డు వరుసగా రెండు నెలలు భారత ప్లేయర్లకే దక్కడం గమనార్హం. ఫిబ్రవరికి గాను యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ ఈ అవార్డును గెలుచుకున్నాడు. ఇక ఇప్పటివరకు ఈ అవార్డును 8 మంది భారత క్రికెటర్లు సాధించారు. ఇందులో గిల్ మూడు సార్లు గెలిస్తే... జస్ప్రీత్ బుమ్రా, శ్రేయస్ అయ్యర్ రెండేసి సార్లు గెలిచారు. అలాగే విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్, భువనేశ్వర్ కుమార్, రిషభ్ పంత్, యశస్వీ జైస్వాల్ ఒక్కోసారి సాధించారు.

## శార్వరి యొక్క అద్భుతమైన ఫ్యాషన్ చిత్రాలు



# డ్రాగన్, స్పిరిట్, పెద్ది ఇండియన్ బాక్సాఫీస్‌ని షేక్ చేస్తాయా?



ఇండియన్ సినిమాల్లో ప్రధానంగా అభిమానులు, ట్రేడ్ వర్గాలు ప్రత్యేకంగా చర్చించుకుంటున్న సినిమాల జాబితాలో ముందు వరుసలో నిలుస్తున్న క్రేజీ పాన్ ఇండియా మూవీస్ డ్రాగన్, స్పిరిట్, పెద్ది. ఈ మూడు సినిమాలు దేనికదే ప్రత్యేకమైనవి. అంతే కాకుండా తొలిసారి స్టార్ హీరోలు, క్రేజీ డైరెక్టర్లు కలిసి చేస్తున్న ప్రాజెక్ట్‌లివి. ఈ మూవీస్ గురించి ఇప్పటికే అభిమానుల్లో, ట్రేడ్ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఈ మూడు క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లలో రామ్ చరణ్ హీరోగా - ఉప్పెన - ఫేమ్ బుచ్చిబాబు సాన రూపొందిస్తున్న -పెద్ది - గ్లింప్స్ ఇటీవలే విడుదలై నెట్టింట సంచలనం సృష్టించడం తెలిసిందే. ఈ మూవీని వచ్చే ఏడాది మార్చి 27న భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు. మరొకటి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగ తెరకెక్కించనున్న హైవోల్టేజ్ యాక్షన్ డ్రామా. టి సిరీస్ బ్యానర్‌తో కలిసి భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై సందీప్‌రెడ్డి వంగ సోదరుడు ప్రణయ్ వంగ నిర్మాణ భాగస్వామిగా వ్యవహరించనున్నారు. ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్న ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ఎప్పుడెప్పుడు స్టార్ట్ అవుతుందా? అని అభిమానులు, సినీ లవర్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

అక్టోబర్‌లో ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్నట్టుగా తెలుస్తోంది. 2027లో దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఆలోచనలో ఉన్నారు. % -యానిమల్ - తరువాత సందీప్ రెడ్డి వంగ నుంచి వస్తున్న సినిమా కావడంతో దీనిపై దేశ వ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి. ఇక దీనితో పాటు యంగ్ టైగర్ ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్‌ల కాంబినేషన్‌లో రానున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా -డ్రాగన్ - కూడా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇప్పటికే షూటింగ్ ప్రారంభించారు. ఈ నెల 22 నుంచి ఎన్టీఆర్ సెట్‌లోకి అడుగు పెట్టబోతున్నాడు. వచ్చే ఏడాది జనవరి 9న ఈ మూవీని రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు కానీ ఆ రోజున వచ్చే అవకాశం లేదని ఏప్రిల్లో ఈ ప్రాజెక్ట్‌ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని ఇన్ సైడ్ టాక్. ఇదిలా వుంటే ఈమూడు పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లు కావడం విశేషం. ఈ మూడు సినిమాలు రికార్డు స్థాయి వసూళ్లతో ఇండియన్ బాక్సాఫీస్‌ని షేక్ చేయడం ఖాయం అని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ మూడు క్రేజీ ప్రాజెక్ట్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని రాజమౌళి ప్రకటించడంతో వీటిపై అందరిలో మరింత ఆసక్తి పెరిగింది.

## రష్మిక మందన్న యొక్క అందమైన మ్యాగజైన్ ఫోటోలు



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com